
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 27, ఫిబ్రవరి 2024 16 పేజీలు



## స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించిన ఎస్‌పి చందనా దీప్తి

చిట్యాల, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త: చిట్యాల పట్టణం గ్రీన్ గ్రో పాఠశాలలో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ మీట్‌ను జిల్లా ఎస్‌పి చందనా దీప్తి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఎస్‌పికి పాఠశాల విద్యార్థులు హిందుస్థాన్ స్కౌట్ అండ్ గైడ్స్ ద్వారా గెస్ట్ స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన చేసి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.



2లో...



## పట్టభద్రుల ఓటర్ల ముసాయిదా
# జాబితా విడుదల

- ఉమ్మడి జిల్లాలో 1,53,827 మంది ఓటర్లు
- మార్చి 14 వరకు ధరఖాస్తుల స్వీకరణ
- ఏప్రిల్ 4న తుది జాబితా విడుదల

వివరాలు 2లో..



ప్రభాతవార్త, సూర్యాపేట : నల్లగొండ , వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా ఈ నెల 24న ఎన్నికల సంఘం పట్టభద్రుల ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల చేసింది. ఎన్నిక త్వరలో జరగనున్నందున పట్టభద్రులు పెద్ద సంఖ్యలో ధరఖాస్తులు చేసుకున్నారు. మరికొందరు ధరఖాస్తులు చేసుకోకపోవడంతో తిరిగి ధరఖాస్తు చేసుకునేందుకు ఎన్నికల సంఘం గడువును కూడా పెంచింది. ఎన్నికల సంఘం ప్రకటించిన ముసాయిదా జాబితా ప్రకారం ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1,53,827 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారు. పురుషులు 98,836 మంది కాగా మహిళలు 54,990 మంది ఉన్నారు. ముసాయిదా జాబితా ప్రకటించిన అనంతరం ధరఖాస్తులు చేసుకోని పట్టభద్రులు, మార్చి 14 వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవచ్చు. ముసాయిదా జాబితాలపై అభ్యంతరాలను పరిశీలించిన మీదట ఏప్రిల్ 4న తుది జాబితాను విడుదల చేయనున్నారు.



## సంవత్సరం లోపలనే రెండు లక్షల ఉద్యోగాలను
## కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం
# భర్తీ చేస్తుంది

ఎంజి యూనివర్సిటీలో మెగా జాబ్‌మేళాను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: సంవత్సరం లోపల రెండు లక్షల ఉద్యోగాలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం భర్తీ చేస్తుందని రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. ఎంజి యూనివర్సిటీని రాష్ట్రంలోనే మంచి యూనివర్సిటీగా తీర్చిదిద్దుతానని ఆయన చెప్పారు. నల్లగొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ప్రతిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్ తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్మెంట్ స్కిల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ మెగా జాబ్‌మేళాకు ఇప్పటి వరకు 12వేల మంది యువతీ, యువకులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. మొత్తం 127 కంపెనీలు 12,733 ఉద్యోగాలు కల్పించేందుకు ఈ జాబ్ మేళాను నిర్వహించారు.

2లో...



## నిట్ట నిలువునా
# జల దోపిడి

- నిద్రావస్థలో అధికార యంత్రాంగం
- ఆందోళనకు సన్నద్ధమవుతున్న అఖిలపక్షాలు
- బొందలుగా మారిన సాగునీటి కాలువలు
- బోరున విలపిస్తున్న అన్నదాతలు
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- గుండాలను కమ్మేస్తున్న కరువు ఛాయలు



2లో...

గుండాల, ప్రభాతవార్త : కోట్లు ఖర్చుపెట్టినా అధికారుల పర్యవేక్షణ కొరవడినట్లు కొట్టొచ్చినట్లు కనిపిస్తుండడంతో జలదోపిడి యద్దేశ్చగా సాగుతుంది. ఫలితంగా. 54వేల ఎకరాలకు నీటిని అందించాల్సి న నవాబుపేట రిజర్వాయర్ నేడు నీళ్ళు లేక విలవిలబోతుంది. రిజర్వాయర్‌లోకి సాగునీరు రాకముందే నిలువునా సాగునీటి జలాలను దోచుకుపోతున్నా సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోవడం లేదని, గుండాల, లింగాలఘనపురం, దేవరప్పుల మండలాల రైతులు అధికారుల వైఖరిపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఒకవైపు ప్రకృతి కన్నెర్ర చేయడంతో భూగర్భజలాలు పూర్తిగా పాతాళానికి పడిపోయి బోరుబావులు బొందలుగా దర్శనమిస్తున్నాయి. ప్రధానంగా మండలంలోని

# పట్టభద్రుల ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు ఎన్నికల సంఘం, జిల్లాల యంత్రాంగం, ఓటర్ల నమోదు ప్రక్రియలో నిమగ్నమైంది. నల్లగొండ జిల్లాలో 74,584 మంది పట్టభద్రులు ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. పురుషులు 47,711 మంది కాగా మహిళలు 26,872 మంది ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 31,778 మంది ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. 19,524 మంది పురుషులు కాగా, 12,254 మంది మహిళలు తమ ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. సూర్యాపేట జిల్లాలో 47,465 మంది పట్టభద్రులు ఓటు హక్కును పొందారు. పురుషులు 31,601 కాగా మహిళలు 15,864 మంది ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. మార్చి 14 వరకు గడువు ఇవ్వడంతో పట్టభద్రుల ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పట్టభద్రుల ఓటర్‌ల నమోదులో మహిళల కంటే పురుషులే ఎక్కువగా ఉన్నారు. నల్లగొండ జిల్లాలో ఒక్కరే థర్డ్‌జెండర్ ఓటును నమోదు చేసుకున్నారు. సూర్యాపేట, యాదాద్రిభువనగిరి, నల్లగొండ జిల్లాలో ఈ సారి ఓటర్ల నమోదు సంఖ్య విడుదల చేసిన ముసాయిదా జాబితా ప్రకారం తక్కువగా నమోదు అయ్యారు. ధరఖాస్తు గడువు పెంచడంతో అధిక సంఖ్యలోనే పట్టభద్రులు ధరఖాస్తులు చేసుకునే అవకాశం ఉంది. గత ఏడాది డిశంబర్ 30 నుండి పట్టభద్రుల ఓట్ల నమోదు ప్రక్రియ ప్రారంభం అయిన సంగతి తెలిసిందే. ఈ నెల 6 వరకు ఫారం 18 ద్వారా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. గడువు ముగిసిన అనంతరం ధరఖాస్తులను విచారించి ముసాయిదా జాబితాను ఈ నెల 24న విడుదల చేశారు. మార్చి 14 వరకు ధరఖాస్తుల గడువు ఉండడంతో ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో పట్టభద్రులు ధరఖాస్తు చేసుకుంటున్నారు. ఈ మేరకు ఆయా జిల్లాల యంత్రాంగం పట్టభద్రులు ధరఖాస్తులు చేసుకోవాలని కోరుతున్నారు. సమావేశాలు నిర్వహించి పట్టభద్రులను చైతన్యపరుస్తున్నారు. అదేవిధంగా వివిద రాజకీయ పక్షాల నాయకులు కూడా పట్టభద్రులు ఓటు నమోదు చేసుకునేలా కృషి చేస్తున్నారు. ఎన్నికల్లో గెలుపొందేందుకు గాను ఆయా పార్టీల నాయకులు, పట్టభద్రులకు తెలియపరిచి ఓటు నమోదు చేసుకోవాలని కోరుతున్నారు. తుది జాబితా విడుదల చేసిన అనంతరమే వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఉప ఎన్నిక జరగనుంది. ఎన్నికల సంఘం సూచనల మేరకు నియమ, నిబంధనల ప్రకారం పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# నిట్ట నిలువునా జల దోపిడి

మొదటి పేజీ తరువాయి



వ్యవసాయ రైతాంగం పూర్తిగా నవాబుపేట రిజర్వాయర్ జలశయాలపైనే ఆధారపడి వ్యవసాయాన్ని సేద్యం చేశారు. విపత్కర పరిస్థితుల్లో నీటిని అందించాల్సిన సంబంధిత అధికారులు సైతం నవాబుపేట రిజర్వాయర్‌లోకి నీళ్ళు రాకుండా ఇతర ప్రాంతాల ప్రజాప్రతినిధులు, జలాశయాలను దారిమళ్ళీస్తున్న సంఘటనలకు అడ్డుకట్ట వేయడానికి సహాయడం చేయడం లేదు. ఇలా నిలువునా జలదోపిడికి గురవుతున్న ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగానికి బాసటగా నిలవాల్సిన ప్రజాప్రతినిదులు సైతం జలదోపిడికి అడ్డు కట్ట వేయడానికి ముందుకు కదలకపోతున్న తీరు పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా సాగునీరు లేక పచ్చని పంట పొలాలు కాపాడుకోవడానికి మండల వ్యవసాయ రైతాంగం భార్యల ఒంటి మీద ఉన్న పుస్తెపోగులను అమ్ముకుని, దొరికిన చోటల్లా అప్పుసప్పులు చేసి పాతాళానికి పడిపోయిన భూగర్భ జలాలను భూమిపైకి తీసుకురావడానికి బోరు బండ్లతో బిల్లింగ్ చేసినా గంగమ్మ తల్లి పైకి రావడం లేదు. జలాశయాలు పూర్తిగా అడుగంటి పోవడంతో గత్యంతరం లేక రైతులు ఎండిపోతున్న పంటలను కాపాడుకోవడానికి అద్దెకు వాటర్ ట్యాంకర్‌లను తెచ్చుకుని వరుస తడులు పెడుతూ అన్నదాతలు పడుతున్న హరిగోసలు అన్ని, ఇన్ని కాదు. అయినా ఇటు స్థానిక ప్రజాప్రతినిదులు, అటు అదికార యంత్రాంగం మనస్సు మాత్రం చలించడంలేదు. నిత్యం వ్యవసాయ బావుల వద్దనే జాగారాలు ఉంటూ కళ్ల ఎదుటనే ఎండిపోతున్న పచ్చని పంట పొలాలను కాపాడుకోవడానికి కర్షకులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నా కనికరం చూపే నాథుడే కరువయ్యాడు. దశాబ్దాలు గడిచిపోతున్నా నవాబుపేట రిజర్వాయర్ నుండి ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగానికి సాగునీటిని సరఫరా చేయాల్సిన కాలువలను సైతం పూర్తి స్థాయిలో లైనింగ్ సీసీ పనులు నోచుకోకపోవడంతో తవ్విన కాలువలు మట్టితో నిండిపోయిన సంఘటనలు గుండాల మండలంలో కోకొల్లలుగా ఉన్నాయి. ఇదేమిటని సదరు పనులు చేసిన నిర్వాహకుల నుండి వాస్తవ పరిస్థితిపై ఆరా తీయగా చేసిన పనులకే కోట్లాది రూపాయల బిల్లు ప్రభుత్వం నుండి రావాల్సి ఉన్నందున తాము ముందడుగు వేయలేకపోతున్నామని ప్రభాతవార్తకు వివరించారు. గత 15 రోజులుగా నవాబుపేట రిజర్వాయర్‌లో నీళ్ళు లేకపోవడంతో జలాశయం పూర్తిగా ఎండిపోయే ప్రమాదం దాపురించింది. వాస్తవంగా ధర్మసాగర్ నుండి వయా ఘన్‌పూర్ రిజర్వాయర్ నుండి నవాబుపేట రిజర్వాయర్‌లోకి సాగునీటి జలాలు చేరాల్సి ఉంది. ఘన్‌పూర్ రిజర్వాయర్ నుండి నవాబ్‌పేట రిజర్వాయర్‌లోకి వచ్చే సాగునీటి కాలువలను శ్రీమన్నారాయణపురం శివారు ప్రాంతంలో ఆ ప్రాంత రైతులు జలాశయాలు నవాబుపేట రిజర్వాయర్‌లోకి రాకుండా అడ్డుకట్ట వేస్తూ సాగునీటిని దారులు మళ్ళీస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. సాగునీటి కాలువలను పూడికమట్టితో నిండిపోయి బొందలుగా మారుతున్నాయి. వచ్చే నీరు సైతం రాకుండా అడ్డుతగిలి ఇతర ప్రాంత ప్రజాప్రతినిధులు సాగునీటి వనరులను దారి మళ్ళీస్తున్నా స్థానిక నేతలు మాత్రం అటు వైపు దృష్టి సారించకపోతుండడంతో నీటి వనరులతో జలకళలాడాల్సిన జలాశయం నేడు నీళ్ళు లేక వెలవెలబోతుంది. జలదోపిడికి గురికాకుండా శాశ్వత పరిష్కార మార్గం చూపాల్సిన అధికార యంత్రాంగం పాలకుల ముందు స్పష్టమైన విధివిధానాలు





రూపొందించకుండా దాటవేసే దోరణి అవలంభిస్తున్నందునే ఏండ్ల తరబడి నుంచి ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగం జలదోపిడికి గురవుతూనే ఉన్నారు. వాస్తవంగా నిర్థిష్టమైన ప్రణాళికలతో కాలువల నిర్మాణం చేపట్టి అప్రమత్తంగా అధికారులు వ్యవహరించకపోతే వ్యవసాయ రైతుల మధ్య ముష్టి యుద్ధాలు జరిగే ప్రమాదాలు లేకపోలేదు. ఏ లక్ష్యంతో అయితే రిజర్వాయర్ నిర్మించారో అదే తరహాలో రిజర్వాయర్‌లోకి సాగునీటి జలాలను తెప్పించి గుండాల మండలానికి చెందిన రైతుల సాగునీటి కండగండ్లను తక్షణమే పరిష్కరించకపోతే ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమం నిర్వహించేందుకు అఖిలపక్ష నేతలు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికైనా సంబందిత అదికారులు, స్థానిక ప్రజాప్రతినిదులు మేల్కొని జలదోపిడికి గురవుతున్న ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగానికి బాసటగా నిలిచి పచ్చని పంట పొలాలను కాపాడేందుకు ఏ కార్యాచరణ రూపొందిస్తారో వేచి చూడాల్సిందే.

# మత్స్యకార సొసైటీల బలోపేతానికి కృషి

## -నియోజకవర్గాల వారీగా సమావేశాల నిర్వహణ

## -జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు

ప్రభాతవార్త సూర్యాపేట: జిల్లాలో మత్స్యకారుల బలోపేతానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో మత్స్యశాఖ అధికారి రూపేందర్ సింగ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్ని నియోజకవర్గాల్లో మత్స్యకారుల సొసైటీల బలోపేతానికి అలాగే సమస్యల పరిష్కారానికి సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎక్కడకూడా చెరువులు కబ్జాలు కాకుండా ఆయా మండలాల తహసిల్దార్లు, ఎంపీడీఓలు, పంచాయతీ అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంఘాల చీఫ్ ప్రమోటర్ బి.శ్రీనివాస్, వివిధ మండలాల సొసైటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించిన ఎస్‌పి చందనా దీప్తి



మొదటి పేజీ తరువాయి

అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎస్‌పి మాట్లాడుతూ ఆటలు ఆడడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతుందని గెలుపు ఓటములు సర్వ సాధారణమని ఓడి ఓడిపోయిన వారు బాధ పడకుండా ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి చిట్యాల మండల విద్యాధికారి నరసింహ, ఎస్‌ఐ సైదాబాబు పాఠశాల ఛైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి,పాఠశాల డైరక్టర్ జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి, నారాయణపూర్ బ్రాంచ్ డైరక్టర్ జి. మురళి, ఏవో పోల గోవర్ధన్ హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి బిర్రు తిరుమలేష్, ట్రైనర్స్, అభినవ్, ధర్మేంద్ర, కోటి, జులి వీరితోపాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైతు మరణానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి

**చిట్యాల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** కనీస మద్దతుధర చట్టం కోసం ఆందోళన చేస్తున్న రైతులపై హర్యానా పోలీసులు దాడిలో శుభకరణ్ సింగ్ అనే రైతు మరణానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని బిఎస్‌పి నకిరేకల్ నియోజకవర్గం ఇంచార్జి మేడి ప్రియదర్శిని డిమాండ్ చేశారు.

# ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి పనులను వేగవంతం చేస్తాం

## కాల్వ నిర్మాణాలకు అందరూ సహకరించాలి;

## ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట, ఫిబ్రవరి26 ప్రభాతవార్త :** ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాల్వల పనులను వేగవంతం చేస్తామని స్దానిక ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. సోమవారం ఎం.పి.డి.వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాల్వల పనులపై నీటిపారుదల శాఖ అధికారులతో చేపట్టిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాల్వల పనుల్లో భూమిని కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తామని, కాల్వల పనులకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని, సంవత్సరంలోపు ఈ పనులను పూర్తి చేసుకుందామన్నారు. ఆయా గ్రామల్లో రైతుల అభిప్రాయాలను సేకరించి నీటిపారుదల శాఖ మంత్రికి విన్నవించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అలాగే మండలంలోని ఉత్తటూరు గ్రామంలో దాత మందడి ప్రభాకర్‌రెడ్డి ఏర్పాటు చేసిన నీటి శుద్ది కేంద్రాన్ని, ప్రభుత్వ నిధులతో నిర్మించనున్న సి.సి రోడ్ల పనును ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ డి.ఈ కృష్ణారెడ్డి, అధికారులు సునీత, నాయకులు గంగుల రాజిరెడ్డి, ఎం.పి.టి.సిలు ఎం.డి రేహాన్, తిమ్మాపురం మహేంధర్‌రెడ్డి, జినుకల ప్రభాకర్, పున్న జగన్మోహన్, గుత్తా నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

# మినీ అంగన్‌వాడీలను అప్గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ఎమ్మెల్యే



**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** మండలంలోని 9 మంది మినీ అంగన్వాడీ టీచర్లను మెయిన్ అంగన్వాడి టీచర్లుగా ప్రమోట్ చేస్తూ అందుకు సంబంధించిన ఉత్తర్వులను సోమవారం నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం వారికి అందజేశారు.తమ పోస్టులను అప్గ్రేడ్ చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి , ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు అంగన్వాడీలు.కార్యక్రమంలో నకిరేకల్ ప్రాజెక్టు సిడిపిఓ ఆగ అశ్ర అంజుమ్, సూపర్‌వైజర్లు సరిత, అంజమ్మ, మినీ అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారికి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

# లక్ష్యం చేరుకోవాలంటే సాధన ముఖ్యం: డిఇఓ నారాయణరెడ్డి

*చౌటుప్పల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*

విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాంలటే కఠిన సాధన అవసరమని జిల్లా విద్యాధికారి డా॥కె.నారాయణరెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్‌లోని జయశ్రీ ఫంక్షన్ హాల్‌లో ఎస్సీ, ఎస్టీ, బిసి సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు, ఇంటర్మీడియట్ వసతి గృహాల విద్యార్థినీ, విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం-ప్రేరణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ చదువు, భవిష్యత్తు పట్ల విద్యార్థినీ, విద్యార్థులు తీసుకోవాల్సిన నిర్ణయాలు, జాగ్రత్తలపై అవగాహన కలిగించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రేరణ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే సరైన ఆలోచనతో సాధన ముఖ్యమని, ఇందుకోసం ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది గొప్పవారి జీవితాలను గమనిస్తే చదువు, శిక్షణ, కఠోర శ్రమ, అకుంఠిత దీక్ష ఒక ఇందనంగా ఉపకరించాయన్నారు. సామాజిక మాధ్యమాల వాడకం పెరిగినందున విద్యార్థులు వాటిపై మొగ్గు చూపి తమ విలువైన సమయాన్ని కోల్పోవద్దన్నారు. అవసరం మేరకే సామాజిక అంశాలను వినియోగించుకోవాలాన్నారు. ప్రముఖ సైకాలజిస్ట్ డా॥పి.లక్ష్మణ్ జీవితంలో విజయం సాధించాలంటే ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలంటే



తీసుకునే నిర్ణయాలు, సాధనల పట్ల విద్యార్థినీ విద్యార్థులకు తనదైన శైలిలో అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ జిల్లా అధికారి రమణి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జయపాల్‌రెడ్డి, ఎంఇఓ నాగవర్ధన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్స్, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులున్నారు.

# శ్రీ లింగ బసవేశ్వర స్వామికి వెండి గొడుగు బహుకరణ

*బీబీనగర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలంలోని పడమటి సోమారం గ్రామంలోని శ్రీ లింగ బసవేశ్వర స్వామి వారికి పడమటి సోమారం గ్రామానికి చెందిన ఎన్ఎఫ్‌సి కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి-మహిపాల్‌గౌడ్ దంపతులు స్వామి వారికి సుమారు రూ.6 లక్షలతో తయారు చేసిన వెండి గొడుగును సోమవారం ఆలయ చైర్మన్ సందిగారి బస్వయ్య, ఎండోమెంట్ అధికారి నరేందర్‌రెడ్డిలకు అందజేశారు. అనతంరం ఆలయ కమిటీ తరపున వారికి కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఆలేటి బలరాం, ఆల్వ గోపాల్‌రెడ్డి, వంటల శ్రీశైలం, నడికుడి వెంకటేశం, బుర్రి శివలింగం, గోరికంటి సుజాత, ఎన్స్ అఫిషియో సభ్యులు రాంసింగ్, ఆలయ పూజారి పుణ్యాసింగ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆలేటి రామ కొండల్, ఆల్వ రామకృష్ణారెడ్డి, బద్దం అంజయ్య, తంతరపల్లి ప్రదీప్‌గౌడ్, సందిగారి చందు, మల్లేశం, గండు రాజు తదితరులున్నారు.

# ఉర్సు ఉత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

*సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం రాచకొండలోని హజ్రత్ గాలిబ్ షాహిద్ దర్గా ఎంతో ఆధ్యాత్మికతను సంచరించుకుందని, చరిత్రాత్మకు నిలయంగా ఉందని ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి అన్నారు. మార్చి 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నిర్వహించే ఉర్సు ఉత్సవాల సందర్భంగా రూపొందించిన వాల్ పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. రాచకొండ ప్రాంత ప్రకృతి అందాలు ఊటి అందాలను తలపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏపూరి సతీష్, ఉప్పల లింగస్వామి, జక్కిడి బాల్‌రెడ్డి, బాలు నాయక్, మాజీ సర్పంచు కొన్‌రెడ్డి నర్సింహా, ఎండి.నహీమ్ షరీఫ్, జక్కిడి చంద్రారెడ్డి, ఉప్పల కృష్ణ, ముస్తాఫాఖాన్, సుర్కంటి జనార్ధన్‌రెడ్డి, పాశం రాములు, వృద్దుల సంఘం అధ్యక్షులు పాశం ధర్మయ్య, ఉప్పల రాజయ్య, ఉబ్బు రాచకొండ రవి నాయక్, జనగాం అంజయ్య, చిలివేరు గాలయ్య, జక్కిడి మల్లారెడ్డి, జక్కా భూషణ్, ఇమ్రాన్, భిక్షం, లాలు నాయక్, మహబూమియా, మసీదు చైర్మన్ ఎండి.యూసుఫ్, భూపని సంజీవ, ఏపూరి గోపాల్, కట్ట లింగయ్య, ఎట్టయ్య తదితరులున్నారు.

# ఆలయంలో ప్రత్యేక పూజలు

*బీబీనగర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం బట్టుగూడెంలోని పాల్వాయిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిస్టా కార్యక్రమాల్లో సోమవారం డిసిసి నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ గడ్డం బాలక్రిష్ణగౌడ్, రామస్వామి శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయం - త్రిపురం అంజన్‌రెడ్డి

*గరిడేపల్లి,పిబ్రవరి 26 ప్రభాతవార్త*

మండలంలోని అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి అన్నారు.మండలంలోని వెలిదండ గ్రామంలో సోమవారం ఆయన 10లక్షల నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామాల్లో ప్రధానంగా అంతర్గత రోడ్ల విషయంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండలానికి రెండున్నర కోట్లు మంజూరు చేశారని తెలిపారు. ఎన్ఆర్ఈజిఎస్ పథకం కింద మంజూరయిన నిధులతో గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మిస్తున్నట్లు తెలిపారు. రహదారుల విషయంలో మంత్రి ప్రత్యేక దృష్టి పెడతారని, దీనిలో భాగంగానే గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని తెలిపారు. కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారుల జిల్లా కన్వీనర్ మేకల



నాగేశ్వరరావు, గ్రామ అధ్యక్షులు చెనగాని సాంబయ్య, రాములు, నర్సింహరావు,సర్పంచు ఆదూరిపద్మకోటయ్య, చెనగాని మట్టయ్య, వీసాల వెంకటేశ్వర్లు, జనం కోటేశ్వరరావు, ఉపసర్పంచు జగన్, వల్లపుదాసు రాజు, ఎంపిటిసిలు సందీప్,పరమేష్, వీసాల నాగరాజు, చెనగాని వెంకన్న, బెల్లంకొండ మోహనరంగా, గుండు ఓంకార్, కిరణ్, నరహరి, సైదులు, రవి, సైదులు, లుకాస్, కనకయ్య, రామారావు, తిరపయ్య, శేఖర్, పీటర్, వినయ్, లక్ష్మయ్య, రమేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజరాజేశ్వరీ కల్యాణ మహోత్సవం

*బీబీనగర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలంలో చెరువు కట్ట వద్ద గల శ్రీ భకాంజ నేయరాజరాజేశ్వర దేవాలయంలో సోమవారం రాజ రాజేశ్వరీ స్వామి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, మాజీ సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా దంపతులు కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

# అభివృద్దే లక్ష్యంగా నిరంతర కృషి : ఎంపిపి తాడూరి

*చౌటుప్పల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలంలో ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నామని ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచుల పదవి కాలం ముగియడంతో గ్రామాల్లో అధికారులే ప్రత్యేక చొరవతో ప్రజా సమస్యలపై దృష్టి సారించాలన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని నీటి సమస్యలను అదిగమించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, ఎంపిడిఓ సందీప్‌కుమార్, తహశీల్దార్ హరిక్రిష్ణ, వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య, ఎంపిటిసిలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

# శివ స్వాములకు కొనసాగుతున్న అన్నదానం

*చౌటుప్పల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులో శివ స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం కానుగు శ్రీను-అంజమ్మ దంపతులు శివదీక్షా పరులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో శివ గురుస్వాములు ఆదిమూలం శంకర్, కుక్కల నర్సింహా, మధు, మారగోని శ్రీనివాసులుగౌడ్, నర్సింహా, సాయి, విగ్నేష్, భాను, అర్చకులు సంతోష్‌కుమార్, సేవకురాలు లక్ష్మమ్మ, శివ స్వాములు తదితరులున్నారు.

# ఈ నెల 29న హుండీల లెక్కింపు

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*

పరమేశ్వరుని పుణ్యక్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు స్వామి అమ్మవార్లకు సమర్పించిన కానుకల హుండీలను ఈ నెల 29న ఆలయ మహామండపంలో లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ తెలిపారు.

# కోదాడ పిఎసిఎస్ చైర్మన్‌గా ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి

<u>*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*</u>

కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఆవుల రామారావుపై ఇటీవల పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో కోర్టు స్టే అనంతరం నూతన చైర్మన్‌గా సోమవారం మండల పరిధిలోని గుడిబండ గ్రామానికి చెందిన ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. సోమవారంకోదాడ పిఎసిఎస్ కార్యాయలంఒల సూర్యాపేట డిఎస్ఓ పద్మ మొత్తం 12 మంది డైరెక్టర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సంఘ సభ్యులందరి ఆమోదంతో శ్రీనివాస్ రెడ్డిని చైర్మన్‌గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు, కాంగ్రెస్ పారీట్ట నాయకులు రైతుల సంక్షేమానికి కృషి చేస్తూ సంఘ అభివృద్ధికి తోడ్పడాలని చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిని అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్లు ఇందిరా, పద్మజా, రవికుమార్, వైస్ చైర్మన్ బుడిగం నరేష్, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు



పాండురంగారావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, మండల అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## తేజ విద్యార్థుల ప్రతిభ

<u>*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*</u>



స్థానిక తేజ పాఠశాల విద్యార్థులు, యూనిక్ అకాడమీ కోదాడ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన చెస్, డ్రాయింగ్ కాంపిటీషన్స్‌లో బహుమతులను అందుకున్నారు. డ్రాయింగ్ కాంపిటీషన్ సీనియర్ విభాగంలో టి.ఉమామహేశ్వరి ప్రథమ బహుమతిని, ప్రియదర్శిని ద్వితీయ బహుమతిని సాధించారు. టి.ఉదయవర్ధనా చారి తృతీయ బహుమతిని సాధించారు. అలాగే అండర్ 7 చెస్ విభాగంలో బి.సాయికార్తికేయ ద్వితీయ బహుమతి, అండర్ 11 విభాగంలో బి.సత్యానందన సాయి, శామ్యూల్ చతుర్ధి బహుమి మిగతా విద్యార్థులు మెడల్స్ సాధించారు. పాఠశాలలో సోమవారం జరిగిన అభినందన సభలో పాఠశాల డైరెక్టర్ జానకిరామయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ప్రతిభను కనపరచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్పారావు, సెక్రటరీ సంతోష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ సోమనాయక్, ఇన్చార్జులు రామ్మూర్తి, ఝాన్సీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులపై జరిగిన కాల్పులకు నిరసనగా ట్రాక్టర్ ర్యాలీ

<u>*మునగాల ప్రభాతవార్త:*</u>



సోమవారం మునగాల గ్రామ రైతు సంఘం ఆధ్వర్యంలో ఇటీవల ఢిల్లీలో జరిగిన రైతు సంఘ ర్యాలీపై జరిగిన పోలీస్ కాల్పుల్లో మరణించిన రైతు శుభచరణ్ సింగ్ మృతికి నిరసనగా మునగాల మండల కేంద్రంలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో ఢిల్లీలో జరుగు రైతు సంఘం ఉద్యమాలకు అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవరం వెంకటరెడ్డి, బుర్రి శ్రీరాములు, షేక్ సైదా చందా చంద్రయ్య, దేశి రెడ్డి, స్టాలిన్ రెడ్డి, గడ్డం వెంకన్న, దేవరం శ్రీనివాస్ రెడ్డి, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్, రైతు సంఘం నాయకులు కాసర్ల వెంకట్, గ్రామ శాఖ కార్యదర్శి కిన్నెర వెంకన్న, సిఐటియు నాయకులు బచ్చలకూర స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీమన్నారాయణ కాలనీలో నగర సంకీర్తన

<u>*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*</u>

కోదాడలో మార్చి 20వ తేదీన శ్రీ కోదండ రామాయలం పునర్ ప్రతిష్ఠ కార్యక్రమం ఈ సందర్భంగా పట్టణంఒల గత 20 రోజులుగా జరుగుచున్న శ్రీ సీతారాముల వారి 108 అష్టోత్తర నామాలలో భాగంగా మొదటి అఖండ హనుమాన్ ఛాలీసా పారాయణం 108 చోట్ల పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు శ్రీమన్నారాయణ కాలనీలోని అన్ని వీధుల్లో కోదండ రామాలయ కమిటీ ఆధ్వర్యంలో నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్థానిక నిర్వాహకులు తుమాటి హైమా సురేష్ రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ నగర సంకీర్తన కార్యక్రమం సాయంత్రం నాలుగు గంటలకు హైమ సురేష్ రెడ్డి ఇంటి వద్ద నుండి ప్రారంభమవుతుందన్నారు. నామాన్ని తీసుకున్న భక్తులు తప్పకుండా సాయంత్రం నాలుగు గంటల వరకు తమ కాలనీకి రావాలని కోరారు. హనుమాన్ ఛాలీసా చేసుకోలేకపోయిన భక్తులుకూడా ఈ నగర సంకీర్తనలో పాల్గొనవచ్చునని తెలిపారు. మహిళలు పసుపు రంగు, పురుషులు తెల్ల దుస్తులు ధరించి పాల్గొనాలని కోరారు.

## పిల్లల్లో పౌష్టికాహారం లోపం లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి

### -అనుబంధ శాకలు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి

### -జిల్లా కలెక్టర్

**ప్రభాతవార్త సూర్యాపేట :** పిల్లల్లో పౌష్టికాహారం లోపం నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని వైద్య, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సోమవవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పిల్లల పౌష్టిక ఆహార లోపం, వయసుకి తగ్గ బురువ అలాగే తగిన ఎత్తుపై అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామ్.. మామ్ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మంగళవారం నుండి పక్కా ప్రణాఇక మేరకు గ్రామ, మండల, పట్టణాల్లో పౌష్టిక ఆహార లోపంతో ఉన్న పిల్లకు మెరుగైన వైద్యం, నాణ్యతతో కూడిన పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్‌పిసిఈఓ అప్పారావు, పిడి మధుసూదన్ రాజు, డీఎంహెచ్ఓ డాక్టర్ కోటా చలం, ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ మురళీధర్ రెడ్డి, డీఐఓ డాక్టర్ వెంకటరమణ, ఐద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్లు నిర్మాణా పనులను పరిశీలించిన జైపాల్ రెడ్డి

<u>*మునగాల ప్రభాతవార్త:*</u>

మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో సోమవారం కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఎన్ఆర్‌జీఈసీ నిధుల నుండి రూ.5లక్షల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణం పనులకు నిధులు మంజూరు చేశారు. కొక్కిరేణి గ్రామంలో జరుగుతున్న పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కొప్పుల జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో మునగాల మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధిలో ముందుకు నడిపించాలని, మంలానికి అధిక నిధులు మంజూరు చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంఒల మునగాల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి కీత రమేష్, కొక్కిరేణి గ్రామ శాఖ అధ్యక్షులు నూక రంగయ్య, గడ్డం శ్రీను, పొన్నం వెంకటరమణ, సాయి, వీరభద్రం, కోట దీనీలు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విజయసంకల్పబస్సు యాత్ర

<u>*నడిగూడెం, ఫిబ్రవరి26, ప్రభాతవార్త :*</u>

రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ విజయసంకల్పబస్సు యాత్రను నిర్వ హిస్తున్న నేపథ్యంలో మార్చి 1న బస్సు యాత్ర సూర్యాపేట నియోజక వర్గానికి చేరుకుంటుందని బీజేపీ నాయకులు వంగవీటి శ్రీనివాసరావు తెలిపారు. పెద్ద ఎత్తున సూర్యాపేటకు చేరుకోనుంది. భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు, నాయకులు తరలివచి విజయవంతం చేయాలని కోరారు. కేంద్రంలో బీజేపీ మూడవ సారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్యనే పోటీ ఉంటుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి బీజేపీని కేంద్రంలో అధికారంలోకి తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో బీజేపీ నిర్వహిస్తున్న విజయ సంకల్పయాత్రకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని అన్నారు. సూర్యాపేటకు మార్చి 1న రానున్న బీజేపీ బస్సు యాత్రకు ఘనస్వాగతం పలకాలని కోరారు.

## రోడ్డు నిర్మాణం చేపట్టాలి

<u>*నడిగూడెం, ఫిబ్రవరి26, ప్రభాతవార్త :*</u>

మండలంలోని నారాయణపురం క్రాస్‌రోడ్డు నుండి గ్రామ వెలుపల వరకు కిలోమీటర్ దూరం రోడ్డు అధ్వానంగా ఉన్నందున వెంటనే బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టి ఇబ్బందులు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు. రహదారిపై కంకర తేలి గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందిగా మారిందన్నారు. నిధులు మంజూలు అయినప్పటికి రోడ్డు నిర్మాణం పూర్తిగావించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రయాణికులు అంటున్నారు. కంకర రాళ్ళు చేరడంతో ద్విచక్ర వాహన చోదకులు సైతం కింద పడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. నిత్యం ఈ రహదారిగుండా వందలాది వాహనాలు ప్రయాణిస్తుంటాయి. రహదారి అద్వానంగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఇంటర్ అర్హత ఉపసంహరించుకోవాలి

<u>*నడిగూడెం, ఫిబ్రవరి26, ప్రభాతవార్త :*</u>

అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న హెల్పర్‌లకు గతంలో 10వ తరగతి అర్హతగా నిర్ణయించగా ప్రస్తుతం ఇంటర్ అర్హత ఆదారంగా పదోన్నతులు కల్పిస్తామని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీఐటీయూ మండల కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. ఎంతోకాలంగా అంగన్‌వాడీ హెల్పర్‌లు, విలువైన సేవలు అందిస్తున్నారని అన్నారు. పదోన్నతులు కల్పించేందుకు ఇంటర్ అర్హతను నిర్ణయించడం సరైంది కాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది అంగన్‌వాడీ ఉద్యోగులు ఉండగా అందులో 50 శాతం హెల్పర్‌లు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహించడంలో ప్రభుత్వ పాత్ర వహిస్తున్న హెల్పర్‌లకు పదోన్నతులకు ఇంటర్ అర్హత నిర్ణయించడం ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 10వ తరగతి అర్హత ప్రకారం పదోన్నతులు కల్పిస్తున్నారని అన్నారు. హెల్పర్‌లను టీచర్‌లుగా పదోన్నతి కల్పించాలని కోరారు.

## బీజేపీ విజయ సంకల్పయాత్రలో భారీ సంఖ్యలో పాల్గొనండి

<u>*అనంతగిరి ప్రభాతవార్త:*</u>

కోదాడ నియోజకవర్గంలో మార్చి 1న ఉదయం 10 గంటలకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరగబోయే కృష్ణ విజయ సంకల్ప యాత్ర కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమంలో జాతీయ రాష్ట్ర ప్రాంత నాయులు పాల్గొనుదరు దానిలో భాగంగా అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ సోమవారం వివిధ మండలాల కార్యకర్తలను కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి మొబలేషన్ ఇన్చార్జి వంగవీటి శ్రీనివాసరావు కూడా వివిధ మండలాలని, కోదాడ పట్టణంలో పర్యటించుచున్న సందర్భంగా పత్రికా విలేకరుల ఉద్దేశించి విషయాన్ని ప్రకటించడం జరిగింది. కావున ఆరోజు జరగబోయే కృష్ణ విజయ సంకల్ప యాత్రలో పార్టీ కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# రైతుల ధాన్యాన్ని కటింగ్‌ల పేరుతో దోస్తే ఊరుకునేది లేదు

### - ఎమ్మెల్యే చింతకుంట

**ఎలిగేడు,ప్రభాతవార్త :** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని సహకార సంఘాల కొనుగోలు కేంద్రాల్లో ఐకెపి కేంద్రాల్లో కటింగ్‌ల పేరుతో రైతుల ధాన్యాన్ని దోచుకుంటే ఊరుకునేది లేదని పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయరమణారావు అన్నారు. సోమవారం ఎలిగేడు మండలం రాములపల్లె గ్రామంలో 12 లక్షల ఎంజీఎన్ఆర్ఇజీఎస్ నిధులతో నిర్మించుకున్న అంతర్గత సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట మాట్లాడుతూ రైతులకు ట్రక్ షీట్ ఇవ్వాలని ప్రతిపక్షంలో ఉన్నప్పటినుండి పోరాటం చేస్తున్నానని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొంతమంది మిల్లర్లతో కుమ్మక్కై కటింగ్‌ల పేరు మీదు కమిషన్లు దండుకుంటున్నారని ఎవరినీ వదిలి పెట్టేది లేదన్నారు. రైతులకు కటింగ్ లేకుండా కొనుగోలు చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని గ్రామాల్లో ఎక్కడ సీసీ రోడ్లు అవసరం ఉన్న నా దృష్టికి తీసుకువస్తే ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో



జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజనరసయ్య,ఎంపీడీవో వై.భాస్కరరావు,ఎంపీవో అనిల్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ యూత్ కార్యదర్శి దుగ్యాల సంతోష్‌రావు, నాయకులు వెంకటేశ్వరరావు, రమేష్, లక్ష్మణ్, పరశురాములు గౌడ్,అమ్ముల రమేష్, బుర్ర సత్యనారాయణ,దేవరాజ్ శ్రీనివాస్‌రెడ్డి,తిరుపతిగౌడ్,లతా పాటు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పౌరహక్కుల దినోత్సవాన్ని పకడ్బంధీగా నిర్వహించాలి



**- తాహసీల్దార్‌కు వినతిపత్రం అందించిన ప్రజాసంఘాలు**

*మంథని రూరల్ - ప్రభాతవార్త*

ప్రతినెల చివరి తేదిన నిర్వహించే పౌరహక్కుల దినోత్సవాన్ని నామ మాత్రంగా కాకుండా పకడ్బంధీగా నిర్వహించాలని ప్రజాసంఘాల నాయకులు సోమవారం తాహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ పౌరహక్కుల దినోత్సవాన్ని అధికారులు నామమాత్రంగా నిర్వహిస్తున్నారని దీనిని ప్రతిష్టాత్మకంగా నిర్వ హించాలని వారు డిమాండ్ చేశారు. పౌరహక్కుల దినోత్సవంలో భాగంగా మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులు పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా దళితులు, గిరిజనులు బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యాయనం చేయాలని వారు కోరారు. ప్రతి సమస్యపైన సమీక్ష నిర్వహించి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్‌ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మంథని మండల కన్వీనర్ కాసిపేట పోశం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, దళిత ప్రజాసంఘాల నాయకులు కస్తూరి బాపు, తోకల మల్లేష్, అక్కపాక కుమార్, రామగిరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విజయ సంకల్ప బస్సు యాత్ర విజయవంతం చేయండి

### - బిజెపి జిల్లా అధ్యక్షులు భాగ్యరెడ్డి

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*

తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా బిజెపి నిర్వహిస్తున్న విజయ సంకల్ప బస్సుయాత్ర ఈనెల 29న హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ప్రవేశి స్తున్నందున విజయవంతంచేయాలని జిల్లా బిజెపి అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నేరేడుచర్లలో హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ్ అంబళ్ల నరేష్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు మండలాల సన్నాహక సమావేశంలో రాష్ట్ర బిజెపి నాయకురాలు చల్లా శ్రీలతారెడ్డితో కలిసి మాట్లాడుతూ ఈనెల 29న విజయ స ంకల్పయాత్ర నేరేడుచర్ల మండలం నుండి ప్రారంభమై గరిడేపల్లి మీదుగా హుజూర్‌నగర్ వరకు బస్సుయాత్ర కొనసాగుతున్నదని విజయ సంకల్ప బస్సుయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గసభ్యులు కొత్తూరు వెంకటేశ్వర్లు, పార్లమెంట్ విస్తారక్ సతీష్,నేరేడుచర్ల మండల, పట్టణ



అధ్యక్షులు పార్తనబోయిన విజయ్‌కుమార్, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, పాలకవీడు మండల అధ్యక్షులు గుండ్రెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, గరిడేపల్లి మండల అధ్యక్షులు నర్సింగ్ అంజయ్య, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీపీఐ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

*జనగామ టౌన్, ఫిబ్రవరి26 ప్రభాతవార్త :*

ఢిల్లీలో రైతులపై మోడీ ప్రభుత్వ ధమనకాండకు నిరసనగా జనగామలో మోడీ దిష్టిబొమ్మను సీపీఐ ఆధ్వర్యంలో దగ్ధం చేసినట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి తెలిపారు. సోమవారం జనగామ జిల్లాకేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు సీపీఐ కార్యకర్తలతో కలిసి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కావాలని రైతులు చేస్తున్న ఆందోళనకారులపై బీజేపీ ప్రభుత్వం లాఠీచార్జీ చేయడమే కాకుండా కాల్పులు జరపడంతో ఒకరైతు మరణించాడని, దీనికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా మోడి విధానాలను నిరసిస్తూ ఆయన



దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం రాజారెడ్డి మాట్లాడుతూ రైతులపై ఏమాత్రం ప్రేమ ఉన్న వారు కోరిన న్యాయమైన గిట్టుబాటు ధరను ప్రభుత్వం చట్టబద్దంగా నిర్ణయించి వారి ఉద్యమాన్ని ఆపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతు ఉద్యమాన్ని పరిష్కరించలేని పక్షంలో దేశంలోని రైతులందరు సంఘటితమై రైతు కార్మిక వర్గం సమైక్యంగా రాబోయే ఎన్నికల్లో బీజేపీ పార్టీని చిత్తుగా ఓడించడం ద్వారా రైతులకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఆదిసాయన్న, జిల్లా నాయకులు మంగళంపల్లి జనార్ధన్, చొప్పరి సోమయ్య, జువారి రమేష్, కావట్ యాదగిరి, రావుల సదానందం, పాతూరు ప్రశాంత్, మల్లేశం, కుమారస్వామి, తోటరమేష్, గూడెల్లి రాజు, చామకూర యాకూబ్, శ్రీశైలం, నగేష్, సఖి, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఊట్కూరి అశోక్ గౌడ్

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండల కేంద్రానికి చెందిన ఊట్కూరి అశోక్ గౌడ్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ ఆధ్వర్యంలో ఈ నియామకం జరిగింది. ఆర్ఎస్ఎస్ ఏబీవీపీ బీజేపీ పార్టీలతో విడదీయని బంధం ఉన్న ఊట్కూరి అశోక్ గౌడ్ గత కొన్ని సంవత్సరాల నుండి జిల్లా ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్నారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రజల సమస్యల పరిష్కారం కోసం పార్టీ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ఆయన తక్కువ కాలంలోనే ప్రత్యేక గుర్తింపు పొందారు. అశోక్ నియామకం పట్ల పలువురు అభినందించారు.

# 28న ఉపాధిహామి ప్రజా వేదిక

*త్రిపురారం,26ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

త్రిపురారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఈ నెల 28న ఉదయం 10గంటలకు ఉపాధిహామి ప్రజా వేదిక నిర్వహించనున్నట్లు ఇంచార్జ్ ఎంపిడివో వాసంశెట్టి సత్యప్రభ తెలిపారు. సోమవారం స్థానికంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ 2022 మార్చి నుండి 2023 వరకు మండలంలోని 32 గ్రామ పంచాయతీలలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకంలో సుమారు రూ.1.60కోట్ల విలువతో చేపట్టిన 543 పనులకు ఇటీవల నిర్వహించిన గ్రామ సభల నివేదికలను ప్రజా నివేదించినట్లు ఆమె తెలిపారు. ఆమె వెంట ఎపివో శ్యామల తదితరులు ఉన్నారు.

# ఇంటర్ పరీక్షల ఏర్పాట్లు షురూ

*త్రిపురారం,26ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల పరీక్షా కేంద్రంలో ఈ నెల 28నుండి మార్చి 14 వరకు నిర్వహించే ఇంటర్ పరీక్షల నిర్వహణకు సర్వం సన్నద్ధం అయినట్లు పరీక్షల చీఫ్ కస్టోడియన్ అజ్మీర రవి తెలిపారు. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ కంపసాగర్ మిర్యాలగూడ మండలం తుంగపాడు ఆదర్శ పాఠశాలకు శాంతినికేతన్ కళాశాలకు ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సరంకు చెందిన 616 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించే పరీక్షల నిర్వహణలో డిపార్ట్‌మెంట్ అధికారితో పాటు 15 మంది సిబ్బంది విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష నిర్వహణకు వినియోగించే ప్రశ్నా పత్రాలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో భద్రపరిచినట్లు, సిసి కెమెరాల పర్యవేక్షణలో జరుగనున్న ఈ పరీక్షలకు ఉదయం 8 గంటలకు పరీక్ష హాల్‌లోకి అనుమతించనున్నట్లు ఆయన తెలిపారు.

# చీదెళ్ల జాతరలో ప్రారంభమైన రెండు రాష్ట్రాల స్థాయి కబడ్డీ క్రీడలు

**పెన్‌పహాడ్,26ఫిబ్రవరి,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర సోమవారం మూడవ రోజుకు చేరుకోగా,జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన రెండు రాష్ట్రాల స్థాయి ఇన్విటేషన్ కబడ్డీ క్రీడలను ఆలయ కమిటి చైర్మన్ మోదుగుల నర్సిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ క్రీడలు మానసిక శారీరక ఉల్లాసానికి,దేహదారుఢ్యానికి దోహద పడతాయని, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ క్రీడలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా జాతరకు విచ్చేసిన భక్తులతో దేవాలయం వద్ద సందడి నెలకొన్నది.మొక్కులలో భాగంగా భక్తులు వారి మొక్కులను చెల్లించి పురోహితులచే ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.రాత్రి నెల్లూరివారిచే డాన్స్ బేబి డాన్స్ ఆట పాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జూలకంటి వెంకటరెడ్డి, మాజి సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, ఆలయ కమిటి వైస్ చైర్మన్ దేశగాని రాజీవ్‌గాంధీ, కోశాధికారి జాల సైదులు, కమిటి సభ్యులు గొట్టిపర్తి గోవింద్,కొండమీది పిచ్చయ్య, నాయకులు ఎడ్ల వెంకట్‌రెడ్డి,వరికల్లు శ్రీనివాస్, కీర్తి వెంకటరావు,జూలకంటి శ్రీనివాస్‌రెడ్డి,జూలకంటి రాజశేఖర్‌రెడ్డి,మద్ది అంజిబాబు, దొంతగాని రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.



# నేషనల్ పీపుల్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ జిల్లా ప్రాంతీయ కార్యాలయం ప్రారంభం




*చండూరు,26ఫిబ్రవరి,ప్రభాతవార్త:* నేషనల్ ఫోరం ఫర్ పీపుల్స్ ఎంపవర్‌మెంట్ అండ్ సోషల్ జస్టిస్ జిల్లా ప్రాంతీయ కార్యాలయం చండూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రారంభించారు. రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కంచర్ల నిశాంత్ సాగర్ బొమ్మరగోని కిరణ్ షిషర్, హైకోర్టు న్యాయవాదులు కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించి మాట్లాడారు. మానవ హక్కుల ఉల్లంఘనపై, సమాజంలో రుగ్మతగా ఉన్న మూడనమ్మ కాలులపై అవగాహన కల్పించడంలో ఈ ఫోరం ముందు ంటుందని, న్యాయ చట్టాలపై అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్య పరుస్తుందని తెలిపారు. విద్య, ఉద్యోగం తదిత విశయాలపై అవగాహన కల్పిస్తూ అందరికి అందుబాటులో ఉంటుందని, విద్యార్థినిలకు మహిళా చట్టాలపై అవగాహన, నిపుణులచేత మానసిక ఒత్తిడి అదిగమించడానికి కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. రైతు, కార్మిక ,పారిశ్రామిక తదితర రంగాలలో పని చేసే కార్మికులకు వారి హక్కులను తెలియజేస్తూ ఫోరం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఫోరం జిల్లా కన్వీనర్‌గా మండల నాగరాజు, కమిటి సభ్యులుగా మారుతి, శివలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో అసిఫాబాద్ జిల్లా కన్వీనర్ శ్రీకాంత్, సైదులు, నవీన్, శివ, శివకుమార్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానం విగ్రహ ప్రతిష్ట మరియు ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి

*గుర్రంపోడ్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:* గుర్రంపోడ్ మండల పరిధిలో గల చేపూరు మరియు చామలేడు గ్రామాలలో జరుగుతున్న విగ్రహాల ప్రతిష్ట మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన బుసిరెడ్డి పాండురంగారెడ్డి కార్యక్రమంలోని భాగంగా ఆహ్వాన మేరకు బుసిరెడ్డి పాండురంగారెడ్డి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ చామలేడు మరియు చేపూరు గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు ఇక్కడకు వచ్చి విగ్రహ ప్రతిష్టను తిలికించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. అది కూడా విగ్రహ ప్రతిష్ట మహోత్సవ రోజు నన్ను ఆహ్వానం పలకడం నేను ఏనాడో చేసుకున్న పుణ్యఫలం అని అన్నారు. ఇదివరకే ఈగ్రామ పెద్దలు అడగ్గానే గుడికి విరాళాలు అందజేయడం జరిగింది. గ్రామాలలో గ్రామ పురోహితులు ద్వారా పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఇక్కడికి విచ్చేసిన గ్రామంలోని ప్రజలందరూ విశేష పూజలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం కొరకు రూ. 50వేలు కేటా యించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గాలి సరిత రవి కుమార్‌గౌడ్, వెలగపూడి కర్ణాకర్ రావు, ఉట్లపల్లి సర్పంచ్ షేక్ మదర్స, గుర్రంపోడ్ సర్పంచ్ సయ్యద్ మియా, నెల్లికల్ సర్పంచ్ జనార్థన్ రెడ్డి, కున్‌రెడ్డి సంతోష్‌రెడ్డి, బ్రహ్మం, వైస్ ఎంపిపి యడవల్లి దిలీప్‌రెడ్డి, కలసాని చంద్రశేఖర్ యాదవ్, మైసయ్య, బీరెల్లి శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మెల్యే తనయుడు విపుల్ కుమార్ జన్మదిన వేడుకలు

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తనయుడు విపుల్ కుమార్ తన జన్మదినోత్సవం సందర్భంగా చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ శివారులోని జాతీయ రహదారి పక్కన గల శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఆయన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు స్వామివారి ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం విపుల్‌కుమార్‌ను ఆగ్రామానికి చెందిన ప్యాక్స్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహ్మగౌడ్, కాటం సత్తయ్య, ఏనుగు పద్మారెడ్డి, కర్థూరి మల్లారెడ్డి, దేశబోయిన మల్లేష్, అరూరి పాండు మంకాల శ్రీను, దేవిరెడ్డి, లింగారెడ్డి, కాటం గణేష్, అంతటి సాయి, బైకాని స్వామి యాదవ్, దేశబోయిన లింగస్వామి, గోలి అరవింద్ అంజనేయ స్వామి ఆలయం ప్రాంగణం లో కలిసి శాలువాలు కప్పి సన్మానించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతోనిండునూరేళ్ళు జీవించాలంటూ ఆకాంక్షించారు.




# మత్స్యకార సొసైటీల బలోపేతానికి కృషి

### -నియోజకవర్గాల వారీగా సమావేశాల నిర్వహణ
### -జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు

*ప్రభాతవార్త సూర్యాపేట:* జిల్లాలో మత్స్యకారుల బలోపేతానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో మత్స్య శాఖ అధికారి రూపేందర్ సింగ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్ని నియోజకవర్గాల్లో మత్స్యకారుల సొసైటీల బలోపేతానికి అలాగే సమస్యల పరిష్కారానికి సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎక్కడకూడా చెరువులు కబ్జాలు కాకుండా ఆయా మండలాల తహసిల్దార్లు, ఎంపీడీఓలు, పంచాయతీ అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంఘాల చీఫ్ ప్రమోటర్ బి.శ్రీనివాస్, వివిధ మండలాల సొసైటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ నూతన కమిటి ఎన్నిక

*దేవరకొండ,26ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



దేవరకొండ పట్టణంలో సోమవారం ఆటో డ్రైవర్లు సమావేశం నిర్వహించి దేవరకొండ, కొండమల్లేపల్లి ఆటో యూనియన్ నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. గౌరవాధ్యక్షులుగా జానయ్య, అధ్యక్షులుగా ఎండి జానీబాబా, ఉపాధ్యక్షులుగా ఆకూరి చిన్నరాజు, యాదయ్య, ప్రధాన కార్య దర్శిగా మూడవ సుక్యా, సహాయ కార్యదర్శిగా తోటపల్లి నగేష్, సాంబ, కార్యనిర్వాహక కార్యదర్శిగా మేడవోని మల్లేష్, ఎండి ఆకేల్, కోశాధికారి వెంకన్న, కార్యవర్గ సభ్యులుగా రాజా, ఎండి నిశద్, రాము, సూకి, ఎండి ఉస్మాన్, ఎండి గౌస్, శేఖర్, సర్వన్, మల్లేష్, వినయ్‌లను కమిటి ఏకగ్రీవంగా ఎన్నుకుంది.




# చిన్నారుల పట్ల మర్రిగూడ ఎస్ఐ రంగారెడ్డి ఔదార్యం

### ..రోడ్డు ప్రమాదంలో తండ్రిని కోల్పోయిన చిన్నారులకు పదివేల రూపాయల సహాయం అందించిన ఎస్ఐ

**మర్రిగూడ,26ఫిబ్రవరి,ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో తండ్రిని కోల్పోయిన చిన్నారుల పట్ల మర్రిగూడ ఎస్ఐ కె. రంగారెడ్డి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. మండలంలోని రాంరెడ్డి పల్లి గ్రామానికి చెందిన పగిళ్ల వెంకటేష్ (33) గత నెల 24న రాంరెడ్డిపల్లి శవారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసు పత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల 3న మృతి చెందాడు. నిరుపేద కుటుంబా నికి చెందిన వెంకటేశ్ కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించు కుటున్నాడు. మృతుడికి భార్య, 10 సంవత్సరాల లోపు కుమారుడు, కూతురు ఉన్నారు. దాంతో ఎస్ఐ రాంగారెడ్డి తనవంతు సహాయంగా కుటుంబ పోషణ కొరకు సోమవారం 10వేల రూపాయల ఆర్థిఖ సహాయాన్ని చిన్నారులకు అందజేశారు. ఆయన వెంట ఎలిమినేటి సత్తిరరెడినడ, పగిళ్ల లింగస్వామి, పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ఎన్‌హెచ్‌ఆర్‌ఓ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్‌కు జాతీయ పురస్కారం

*మర్రిగూడ,26ఫిబ్రవరి,ప్రభాతవార్త :*



మండల కేంద్రానికి చెందిన శిలువేరు రాజశేఖర్ ప్రపంచ మాతృదినోత్సవం సందర్భంగా సోమవారం ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలులో జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. లిటిల్ ఛాంప్స్ అకాడమి ఆఫ్ ఇండియా ,వివేకానంద విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈ పురస్కారాలను అందజేశారు. జాతీయ మానవ హక్కుల పరిరక్షణ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రాజశేఖర్ సామాజిక ఆధ్యాత్మిక రంగాలలో చేస్తున్న కృషికిగాను ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ లిటిల్ చాంప్స్ అకాడమీ సెక్రటరీ బుచేశ్వరరావు ,నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ డా, బి, నాగరాజు, వివేకానంద సంస్థల విద్యావేత్త కొలుకలూరి రవి బాబు చేతుల మీదుగా పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉందని ,తన సేవలను గుర్తించి జాతీయ పురస్కా రానికి ఎంపిక చేసినందుకుగాను వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో వివేకానంద విద్యావిహార్ కరస్పాండెంట్ రఘు, ప్రదీప్, శివ, సాయి, నాట్యగురువు డాక్టర్ పావని చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు ప్రజలతో స్నేహబందాన్ని కలిగి ఉండాలి

*సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*

నంస్థాన్‌నారాయణపురం నూతన ఎస్ఐగా పదవీ బాద్యతలు స్వీకరించిన జగన్‌ను సోమ వారం రాష్ట్ర హైకోర్టు న్యాయ వాధి నర్రి స్వామి సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహా రిస్తూ రక్షణ కల్పించాలన్నారు.



# తోటి మిత్రులకు అండగా నిలుస్తూ అందరికీ ఆదర్శంగా...

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

తమతోపాటు చదువుకున్న వారికే కాక తాము చదువుకున్న పాఠశాలలో విద్యను అభ్యసించిన వివిధ బ్యాచ్‌ల మిత్రులు ఆపదలో ఉంటే వారికి ఆపన్నహస్తాన్ని అందిస్తూ ఆర్థిక హార్దిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకుంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు.నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఇటీవలి స్వాన్( స్టూడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ నార్కట్‌పల్లి) అనే సంస్థను స్థాపించి తమ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులకు అండగా ఉండేందుకు అన్ని బ్యాచ్‌ల వారిని సభ్యులుగా చేర్చుకుని అందరికీ అండగా ఉండడానికి నిలబడ్డారు.ఈ క్రమంలో ఇటీవలి గుండెపోటుతో అకాల మరణం చెందిన కక్కిరేణి గ్రామానికినల్ల నవీన్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.అతిని భార్య 8 నెలల కుమార్తెకు సోమవారం 40 వేల రూపాయలను అందజేశారు.అదేవిధంగా ఎనుగులదోరి గ్రామానికి చెందిన పనస మల్లేశం ప్రమాదవశాత్తు తాడిచెట్టు పైనుంచి పడి రెండు కాళ్ళు విరిగిపోయాయి.అయనకు తోటి పాఠశాల మిత్రులు అంతా కలిసి 21 వేల రూపాయల నగదు, ఒక క్వింటా 50 కేజీలు బియ్యం అందజేశారు.అదేవిధంగా ఆటోలో ప్రయాణిస్తూ ప్రమాదానికి గురైన జల శివ



కాలు విరగడంతో 2 నెలలుగా చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనకు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.తమ తోటి విద్యార్థులే కాకుండా తమ పాఠశాలలో చదువుకున్న ప్రతి విద్యార్థికి సహాయం అందజేయాలన్న సంకల్పంతో చేస్తున్న పనులు అందరికీ ఆదర్శవంతంగా నిలుస్తున్నారు.కార్యక్రమంలో స్వాన్ సభ్యులు మెరుగు శ్రవణ్, దామెర నవీన్, కన్నెబోయిన నరసింహ, గూడూరు అంజిరెడ్డి, వెంకట్ రెడ్డి, నర్సింగ్ రావు, రాజు, గోపి, జిల్లా మహేశ్, ఉదయ్, మామిడి సుధాకర్ రెడ్డి, మిరియాల సైదులు తదితరులు పాల్గొన్నారు.




## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:




చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు మార్చి నెలలో జరిగే వార్షిక పరీక్షలు రాయనున్న నేపథ్యంలో ఆ గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ కొయగూర శ్రీనివాస్‌గౌడ్(సన్నీ) జూలీ దంపతులు సమకూర్చిన పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్కేల్ పెన్సిల్ లాంటి వంటి పరీక్ష సామాగ్రిని 1985 86 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన తన స్నేహితులు సోమవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. వార్షిక పరీక్షల్లో 10జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.5,116లు ప్రోత్సాహకంగా అందజేస్తానని ఎన్ఆర్ఐ శ్రీనివాస్ గౌడ్ (సన్నీ) ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థుల జీవితాల్లో పదో తరగతి, అందులో సాధించే ఫలితాలు ఎంతో కీలకమన్నారు. కష్టపడి చదివి పరీక్షలు బాగా రాయాలని ఉత్తమ ఫలితాలు అందుకొని తల్లిదండ్రులకు , పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొండకింది అంజిరెడ్డి, పూర్వ విద్యార్థులు పానుగుల్ల వెంకటేశం, తాటి ధనుంజయ, పైళ్ళ మల్లేష్, కోయగూర లింగస్వామి, మందుల జంగయ్య, అచ్చిన వెంకటేశం, పైళ్ళ వెంకటేశం, శివశెట్టి జంగయ్య, మాజీ సర్పంచి ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి, రత్నం నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# మౌళిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం;



తిమ్మాపురం మహేందర్‌రెడ్డి

రామన్నపేట, ఫిబ్రవరి26 ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రతీ గ్రామాల్లో మౌళిక సదుపాయాలను సమకూర్చడమే కాంగ్రేస్ ప్రభుత్వ లక్ష్యమని ఎం.పి.టీ.సి తిమ్మాపురం మహేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని వెల్లంకి గ్రామంలో 3వ వార్డులో ప్రభుత్వ నిధులతో నిర్మాణం చేపడ్తున్న డ్రైనేజీ పనులను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చి తీరుతుందని, ఇప్పటికే ఆరు గ్యారెంటీల్లో మొదటగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, 10లక్షల వరకు ఆరోగ్యశ్రీ పథకం అమలు చేయగా మరో రెండు గ్యారెంటీలైన 500రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. అలాగే ఇచ్చిన హామీలన్ని నెవేరనున్నాయని ప్రజలు కాంగ్రేస్ ప్రభుత్వం పట్ల పూర్తి విశ్వాసంతో కలిగి ఉన్నారని వివరించారు. అలాగే గ్రామానికి చెందిన ఆవనగంటి పిచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఎం.పి.టీ.సి మహేందర్‌రెడ్డి పరామర్శించి 5000రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రేస్ నాయకులు గోషిక కొండల్‌రెడ్డి, కణుతాల భాస్కర్‌రెడ్డి, దొమ్మాటి లింగారెడ్డి, ఎడ్ల సురెందర్‌రెడ్డి, నిమ్మల మధు, పోచబోయిన పరమేష్, గుంటోజు మధుచారి, ఆవనగంటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంత ఎత్తుకు ఎదిగిన మూలాలను మరువద్దు

ఘనంగా వీడ్కోలు సమావేశం

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** విద్యార్థులు భవిష్యత్తులో సన్మార్గంలో ఉన్నత స్థాయికి ఎదగాలని, ఎంత ఎత్తుకు ఎదిగిన మూలాలను మరవద్దని, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని మండల కేంద్రంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాల ప్రధానాధ్యాపకులు సాగి శైలేంద్రకుమార్ విద్యార్థులను ఉద్దేశించి అన్నారు.కళాశాలలో ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ప్రథమ సంవత్సర విద్యార్థులు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు.సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని, త్వరలో జరగబోవు ఇంటర్మీడియేట్ వార్షిక పరీక్షలతో ఉత్తమమైన ఫలితాలతో ఉత్తీర్ణులు కావాలని, క్రమశిక్షణతో మంచి నడవడితో ఉండాలని ఆకాంక్షించారు.అనంతర ం విద్యార్థులు తమ తమ నైపుణ్యాలతో నృత్య,



నాటక ప్రదర్శనలతో అహుతులను అలరించారు.కార్యక్రమంలో కళాశాల వ్యవహర్త ముద్దం నరసింహ గౌడ్, కళాశాల యాజమాన్య బృందం, మాజి జడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, వంగాల శ్రీనివాస్ రెడ్డి, కొప్పు నాగరాజు, ముద్రబోయిన మల్లేష్, కావటి సత్తయ్య, తరాల శ్రీశైలం, అధ్యాపకులు బ్రహ్మచారి, శబరినాథ్, నర్సింహ్మ, శ్వేత, స్రవంతి, గణేష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## శివ మాలాదారులకు ఘన స్వాగతం

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:



శివమాలాదారులు మండలకాలం దీక్షలో భాగంగా చెరువుగట్టులోని శ్రీశ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానం వరకు చౌటుప్పల్ మండలానికి చెందిన శివ మాలాదారులు సోమవారం గురుస్వాములు వీరమల్ల దాసు, తిగుళ్ళ వెంకటేశం, ఊదరి బాబు, నర్సింహ్మ, గోశిక వినయ్ స్వాములు ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెరుకుంది. ఈ సందర్భంగా శివస్వాములకు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్ కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తనయుడు వేముల విపుల్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని స్వాములకు అల్పాహారం, పండ్లు, నీళ్ళ సీసాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుబ్బ కుమారస్వామి, బండ లింగస్వామి, బత్తుల సత్తయ్య, దొర్నాల రామచంద్రం, మారగోని అంజయ్య, రాచకొండ శ్రీనివాస్, అన్నెబోయిన రమేష్, అంబాల ప్రవీణ్, కాసర్ల నర్సింహ్మ, మిద్దెల మధుసూదన్, బొడిగె రామకృష్ణ, కాసర్ల రాజు, చెరుకు స్వామి, అన్నెబోయిన శివ, గోపగోని లింగస్వామి, నమ్ముల లోకేష్, సీమ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## చెర్వుగట్టులో ప్రత్యేక పూజలు నిర్వహించిన చామల


నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో టిపిసిసి ఉపాధ్య క్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి సోమవారం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామి వారి శేష వస్త్రాలను తీర్థ ప్రసాదాలను అందించి వేదాశీర్వచనాలు అందించారు.కార్యక్రమంలో రేగట్టె నవీన్ రెడ్డి, కట్ట సాయి, ఒంటెపాక శివకుమార్, మిరియాల సైదులు, వంటెపాక శివ తదితరులు పాల్గొన్నారు.

## కనీస సౌకర్యాలను కల్పించాలని వినతి

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



మండలంలోని అక్కెనపల్లి రెవెన్యూ శివారు సర్వే నెం.941/1 కాలనీకి కనీస సౌకర్యాలైన మోడల్ కాలనీ, కరెంటు, మిషన్ భగీరథ మంచి నీటి సౌకర్యాలను కల్పించాలని ఆ గ్రామ మాజీ ఎంపిటిసి మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య ఆ కాలనీ వాసులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతి పత్రాన్ని అందజేశారు.

# నల్లగొండ రైల్వే లైను డబుల్ లైన్ వేయాలి

..రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్



నల్లగొండ అర్బన్ ప్రభాతవార్త

దేశంలో రైల్వే స్టేషన్ల ఆధునికీకరణలో భాగంగా సోమవారం రైల్వే స్టేషన్‌లో అత్యాధునిక వసుతులు కల్పించే ఉద్దేశంతో అమృత్ భారత్ పధకానికి ఎంపికై నల్లగొండ రైల్లే స్టేషన్‌లో రూ.9.50 కోట్లతో వసతుల కల్పనకు ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేయగా నల్లగొండ రైల్వే స్టేషన్లో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి, రైల్వే అధికారి డా॥ప్రదీప్ కుమార్, బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డిలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ నల్లగొండ రైల్ లైనును డబుల్ లైన్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రైల్వే స్టేషన్ అభివృద్ధికి కేంద్రం చొరవ చైపాలన్నారు. నిధులు సరిపోవని, ఇంకో పది కోట్లు కేటాయించి నల్లగొండ రైల్వే స్టేషన్ను మరింత అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. అండర్ ప్రాసెస్‌ల వద్ద ఫ్లైఓవర్లనను ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులు సూచించారు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ రైల్వేలైన్ రావడానికి మాజి ఎంపి భీమ్‌రెడ్డి నర్సి రెడ్డి గొప్ప పోరాటం చేశారని కొనియాడారు. రైల్వే అధికారి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటికే స్టేషన్‌లో పునర్‌నిర్మాణ పనులు చకచకా జరుగుతున్నాయని ప్రస్తుతం నల్లగొండ రైల్వే స్టేషన్‌లో కూడా ప్రయాణీకులకు అవసరమైన అత్యాధునిక వసతుల కల్పనకు రైల్వే శాఖ ఉన్నతాధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించిందన్నారు. దీనిలో భాగంగా ప్లాట్‌ఫారంల ఎత్తు పెంచడం , వాటి ఉపరితల అభివృద్ధి (టైల్స్ వేయడం), స్టేషన్ ముఖభాగం సర్క్యులేటింగ్ ఏరియా విస్తరణ, ఆధునికీకరణ, ప్రయాణకులు వేచి ఉండందుకు వెయిటింగ్ హాల్, ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో పాటు రెండు లిఫ్టుల ఏర్పాటు, విద్యుదీకరణ ఆధునికీకరించడం, ఆకరషణీయమైన సూచిక బోర్డులు, విశాలమైన పార్కింగ్, పచ్చదనం, ఆకర ్షణతో కూడిన భవనాల నిర్మాణం చేపడతామన్నారు. ప్రాణీకులకు క్యాంటీన్, విఐపీలకు లాంజ్ వంటి వసతులు ఆవసరమని ఆయన తలెఇపారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయం ప్రిని ్సపల్ జి.శ్రీనివాస్, స్టేషన్ మేనేజర్ సుధీర్ బాబు, బిజెపి నాయకులు గోలి మధుసుధన్ రెడ్డి, శ్రీదేవి రెడ్డి, రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను కాల్చి చంపుతున్న మోడ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి

## ..సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లి వెంకట్ రెడ్డి



నల్లగొండ అర్బన్ ప్రభాతవార్త

ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ అమలు చేస్తామని గద్దెను ఎక్కినా బిజెపి ప్రభుత్వం వ్యవసాయ మద్దతు ధర చట్ట భద్రత కోసం పోరాడుతున్న రైతులను కాల్చి చంపుతున్నా మోడీ కి రానున్న ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ఢిల్లీలో ఆందోళణ చేస్తున్న రైతులపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దమన కాండను నిరసిస్తూ సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో నల్లగొండ కలెక్టర్ కార్యాలయం ఎదురు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా వెంకట రెడ్డి మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర కల్పిస్తానని గతంలో పార్లమెంటు సాక్షిగా మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని రాజధానికి తరలివస్తున్న రైతులను అడ్డుకునేందుకు సరిహద్దుల్లో పార మిలటరీని ఏర్పాటు చేసి ముళ్ళకంచెలు పెట్టి 25 ఏండ్ల యేవ రైతు శుభకరన్ సింగ్ ని పొట్టన పెట్టుకుందని ఆరోపించారు. దేశ సంపదను అదాని అంబానీలకు కట్టబెడుతున్న మోడీ రైతులకు మద్దతు ధర ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. స్వామినాథన్ కు మోడీ ప్రభుత్వం భారత రత్న అవార్డు ఇచ్చి కమిషన్ సిఫార్సు అమలు చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రైతు సమస్యలు పరిష్కరించకుండా దేశద్రోహులుగా మోడీ ప్రభుత్వం చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందని అరోపించారు. రైతు ఉద్యమాని అణచివేసే ప్రయత్నం ఆపాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించేంతఅవరకు రైతుల పక్షాన ఉండి సిపిఐ పోరాడుతుందని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, గురిజ రామచంద్రం, బొడ్డుపల్లి వెంకట్ రమణ, బొల్లూరి నర్సింహ, టి,వెంకటేశ్వర్లు, బంటు వెంకటేశ్వర్లు, సల్పరాజు రామలింగయ్యలు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థినిలకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణి

..తాటికోల్ సర్పంచ్ జూలూరి ధనలక్ష్మి బాలనారాయణగౌడ్ సహకారంతో ఎన్నో సేవా కార్యక్రమాలు

...బిసి పొలిటికల్ యువజన జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు చింతపల్లి సతీష్‌గౌడ్



**దేవరకొండ,26ఫిబ్రవరి,ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థినీలకు సోమవారం పట్టణంలో బిసి బాలికల హాస్టల్‌లో బిసి పొలిటికల్ యువజన జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు చింతపల్లి సతీష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పరీక్ష ప్యాడ్‌లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాటికోల్ సర్పంచ్ జూలూరి ధనలక్ష్మి బాల నారాయణగౌడ్ సహకారంతో పరీక్ష ప్యాడ్‌లు పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్ మండలంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. విద్యార్థినిలు బాగా చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా పరిష్కారానికి సర్పంచ్ కృషి చేస్తున్నారని తెలి పారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ యువజన జెఏసి కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు చింతపల్లి కలగోని రమేష్,హాస్టల్ వార్డెన్ రేణుక, మహేష్ యాదవ్, ఆంజ నేయులు, సుధాకర్, లలిత, తదితరులు పాల్గొన్నారు.

# పజా ఉద్యమాల్లో పనిచేయాలి : బండ

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండలం కొత్తగూడెంకు చెందిన సిపిఎం మాజీ నాయకులు కొమ్ము మల్లేశంను రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం సోమవారం ఆయన నివాసంలో కలిశారు. ఇటీవలే జైలు శిక్ష అనుభవించి బయటికి వచ్చిన మల్లేశంను ఆయన కలిసి తిరిగి ప్రజా ఉద్యమాల్లో క్రియాశీలకంగా పనిచేయాలని కోరారు. ప్రజా ఉద్యమాల్లో మల్లేశం చేసిన సేవలు నేటికీ గుర్తుంచుకున్నందుకు పార్టీకి, బండ శ్రీశైలంకు మల్లేశం కృతజ ్ఞతలు తెలిపారు.

# తప్పుడు హద్దుల భూమి రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రం రెవెన్యూ పరిధిలోని భూమి తప్పుడు హద్దుల రిజిస్ట్రేషన్ డాక్యుమెంటును వెంటనే రద్దు చేయాలని సంధిల రమేష్ సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. 177 సర్వే నెంబర్లు గౌటె స్వామి, గౌటె బాల నరసయ్యలు చెరో 10 గుంటలు స్థలాన్ని తప్పుడు హద్దులతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, ఈ సందర్భంగా జరిగిన పరిణామాలను ఆయన 3 పేజీల ఫిర్యాదుల పేర్కొన్నారు. వెంటనే రిజిస్ట్రేషన్ రద్దు పరచి న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు.




# స్వామి అమ్మవార్లకు హనుమంత సేవ

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



మండలంలోని గోపలాయిపల్లి లో స్వయంభువుగా కొలువై ఉన్న ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా సోమవారం ఆలయంలో ఉదయం సాయంత్రం హక్షమములు, బలిహరణములు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు హనుమంత సేవను నిర్వహించారు. హనుమంత వాహనంపై రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి అమ్మవార్లు వేంచేసి ఆలయ పురవీధుల్లో భక్తుల గోవింద నామస్మరణల మధ్య భక్తులకు దర్శనమిస్తూ ఊరేగారు. అనంతరం ఆలయంలోకి పున:ప్రవేశించి తమ కరుణాకటాక్ష వీక్షణాలతో భక్తులను అనుగ్రహించారు. కార్యక్రమాలలో ఆలయ అనువంశిక ధర్మకర్త కోమటిరడెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి , కార్యనిర్వహణాధికారి నాగిరెడ్డి , అర్చకులు, సిబ్బంది , భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# యాదగిరీషుడికి రూ.3కోట్ల విలువైన భవనం బహూకరణ

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



సోమవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంకు టీ.శారద హనుమంతరావులు, చైతన్యపూరి హైదరాబాద్ నందు 260 గజాలలో గల సుమారు రూ.3కోట్లు విలువ గల రెండు అంతస్తుల భవనన్ని దేవస్థానముకు దాన పూర్వకంగా ఇచ్చారు. సోమవారం రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి ఎం.రామకృష్ణరావు, ఎఫ్ఎఫ్‌టీ బీ.నరసింహ మూర్తి, డీవై ఈఓ డి.భాస్కర్ శర్మ, ఏఈఓ జి.శ్రావణ్‌కుమార్, ఎస్‌యుపీడీటీ ఏ.సత్యనారాయణ శర్మ, జేఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో ఏక నామ హరే రామ కృష్ణ భజన

## -ప్రసాద వితరణ చేసిన చించు నారాయణ సరళ పుణ్య దంపతులు

**రాజాపేట ప్రభాతవార్త:**

ఏక నామ సంకీర్తన అత్యంత భక్తి భావంతో సాంప్రదాయంగా శ్రీరామ శ్రీకృష్ణ నామ జప యజ్ఞం సోమవారం రాజాపేటలో ఉత్సాహంగా సాగింది. రాజాపేటలోని అత్యంత మహిమగల అతి పురాతన కోరిన కోరికలు తీర్చే శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో రాత్రి శతకోటి హరే రామ నామ సంకీర్తన కార్యక్రమం సందర్భంగా శ్రీరామ శ్రీకృష్ణ నామస్మరణతో మార్మోగింది. సామూహికంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. 7 గంటలకు ప్రారంభం అయిన ఈ కార్యక్రమం గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంఓల పెద్ది సంతోష్‌కుమార్, నాల్ల శేఖర్, బెజుగం చంద్రశేఖర్, కూనూరు బిక్షపతి, మహంత్ మఠంల రమేశ్వర్



దాస్, ఆనందం, ఉప్పల రమేష్, బిర్రు శ్రీను, భద్రప్ప, ఎక్కలదేవి నర్సింలు, బిర్రు భాగ్యలక్ష్మి, గౌటే బాలరాజు, పబోజు రాధమ్మ, అమృత, భార్గవ్, శ్రీరామ్, వినయ్‌కుమార్, సాహిత్, విరాట్, దీక్షిత్, అభి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్టమూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసే తీర్ధప్రసాదాలను అందజేశారు. చించు నారాయణ సరల పుణ్య దంపతులు, కుటుంబ సభ్యులు ప్రసాదం పంపిణీ చేశారు. దంపతులకు అర్చకులు ఆశీర్వచనం చేయగా ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు.

# ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం యువత ఉద్యమించాలి

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**



నేటి యువత ఎదుర్కొంటున్న ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం పాలకవర్గాలపై ఉద్యమించాలని ఏఐవైఎఫ్ మాజీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కళ్ళెం కృష్ణ, దేశ పాలకుల విధానాలు నేటి యువత కర్తవ్యం అనే అంశంపై ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈనెల 28న వరంగల్‌లో జరిగే యువజన రాష్ట్ర సమ్మేళనం యొక్క పోస్టర్‌లను యాదగిరిగుట్టలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ మాట్లాడుతూ.. సమగ్ర యువజన విధానం అందరికీ విద్యా, వైద్యం, ఉపాధి అందించాలని కోరుతూ ఏఐవైఎఫ్ ఉద్యమాలు నిర్వహిస్తుందని, ఈనెల 28న వరంగల్‌లో జరిగే రాష్ట్రస్థాయి సదస్సుకు యవ్వజనలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కొల్లూరి రాజయ్య, సిపిఐ మండల కార్యదర్శి కల్లపల్లి మహేందర్, గోపగాని రాజు, పేరబోయిన బంగారు, ఏఐవైఎఫ్ నాయకులు కంబాల వెంకటేష్, అనంతుల నరసింహ, తోటకూర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని వ్యక్తి మృతి

**వలిగొండ ప్రభాతవార్త:**

లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన వలిగొండ పట్టణ కేంద్రంలో భువనగిరి–చిట్యాల ప్రధాన రహదారిపై సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు మండలంలోని వెల్వర్తి గ్రామానికి చెందిన మంత్రి స్వామి(60) సొంత పని నిమిత్తం వలిగొండకు వచ్చి తిరుగు ప్రయాణంలో తన టీవీఎస్ మోపెడ్‌పై వెళ్తుండగా వెనుక నుండి వస్తున్న లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వెంటనే సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుని భార్య మంత్రి మల్లమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, లారీ డ్రైవర్‌ను, లారీని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ డి.మహేందర్ లాల్ తెలిపారు.



# యాదాద్రి మేడారం చల్లూరు ప్రాంగణం నాడు జయసంద్రం, నేడు నిర్మానుష్యం

**రాజాపేట ప్రభాతవార్త:**



మేడారం జాతర తలపించేలా నిర్మానుష్య ప్రాంగణం ఎత్తైన కొండల మధ్య, ప్రకృతి రమణీయ కమనీయ అందాల వాతావరణంలో నెలకొన్న యాదాద్రి మేడారం చల్లూరు జాతర ప్రాంగణం సోమవారం వెలవెల పోయింది. ఈనెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఐదు రోజుల పాటు సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా గద్దెల ప్రాంగణం జనసంద్రంతో కనిపించగా జాతర ముగిసిన అనంతరం సోమవారం నిర్మానుష్యంగా మారింది. అమ్మవార్లు వనం నుంచి జనంలోకి వచ్చి భక్తులచే మొక్కులు పూజలు అందకున్న అనంతరం తిరిగి వనప్రవేశం చేయగా చల్లూరు గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ప్రాంతం అంతా ఆధ్యాత్మిక చింతన భక్తి పరవశంతో నిండిపోయింది. చివరి రోజు అమ్మవార్ల వన ప్రవేశం అనంతరం సాంప్రదాయ పూజలందుకున్న అమ్మవార్ల ఆనందం ఆశీస్సులు ప్రజలకు తెలియజేస్తూ శుభసూచకంగా ఈనెల 24వ తేదీ రాత్రి వర్షం పడడం విశేషం. ఈ సందర్భంగా యాదాద్రి మేడారం చల్లూరు జాతర నిర్వాహకులలో ఒకరైన తాజా మాజీ సర్పంచి వంచవీరారెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. వచ్చే జాతర అందరి సహకారంతో మరింత ఘనంగా నిర్వహించినట్లు భక్తులకు మరిన్ని సదుపాయాలను కల్పించనున్నట్లు ఆయన చెప్పారు. జాతరకు సహకరించినపోలీసులకు, అధికారులకు, నాయకులకు, నిర్వాహకులకు, జర్నలిస్టులకు, భక్తులకు, ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు వీరారెడ్డి తెలిపారు.

# రాజాపేటలో శ్రీ శివ దుర్గ పిరమిడ్ ధ్యాన మందిరం ప్రారంభోత్సవం

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రంలో గౌటె బాలరాజు అరుణ దంపతులు ఏర్పాటు చేసిన శ్రీ శివ దుర్గ ధ్యాన మందిరం పిరమిడ్‌ను పితామహా సుభాష్ పత్రీజీ ఆశీస్సులతో ప్రారంభించారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులు ధ్యానం చేశారు. ఆత్మజ్ఞాన సజ్జన సాంగత్య కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సామూహిక భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి ప్రజలు, పిరమిడ్ మాస్టర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ప్రతిభను వెలికి తీయడం కోసమే టాలెంట్ టెస్ట్: ఎస్ఎఫ్ఐ

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**



విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం కోసమే టాలెంట్ టెస్టులు ఉపయోగపడతాయని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుర్రు అనిల్, వనం రాజు అన్నారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో అందరూ కూడా చైతన్యవంతంతో, విద్యార్థి జీవిత ప్రయాణాన్ని కొనసాగించాలని వారు అన్నారు. ఎస్ఎఫ్ఐ అధ్యయనం పోరాటం అనే ఆచరణాత్మక నినాదాలు ముందుకు తీసుకెళ్తూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను తీసి వెన్ను తట్టి ప్రోత్సహిస్తుందని వారన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదువుకొని లక్ష్యాల వైపు ప్రయాణించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా రాజు, ఆత్మకూరు మండల నాయకులు వెంకటేష్, సాయిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**



సోమవారం స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా ఖప్రాయపల్లి జడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు హెచ్ఎంగా డి.మధనాచారి, విద్యాశాఖ మంత్రిగా ఆర్.వైష్ణవి, కలెక్టర్‌గా, ఎమ్మెల్యేగా పీ.దివ్యశ్రీ, పీ.దుర్గాభవాని, డీఈఓగా కే.వైష్టవిలు ఒక్క రోజు అధికారులుగా, ఉపాధ్యాయులుగా తమ పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం డి.వెంకన్న, సెక్రటరీ సహేష్, ఉపాధ్యాయులు ఏ.రాంబాబు, కే.శ్రీధర్, ఏ.శ్రీహరి, బీ.యాదయ్య, ఎం.జయశ్రీ, ఎండీ.గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# మీడియా అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డి నియామకం హర్షణీయం

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా ఐజేయు జాతీయ అధ్యక్షులు కే.శ్రీనివాస్ రెడ్డిని నియమించడాన్ని హర్షిస్తూ టీయూడబ్ల్యూజే(ఐజేయు) మండల అధ్యక్షుడు నోముల నర్సిరెడ్డి, సంఘ నాయకులు సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ తొలి చైర్మన్‌గా నిష్పాక్షపాతంగా, నిస్వార్ధంగా, సమర్ధవంతంగా శ్రీనివాస్ రెడ్డి నెరవేర్చారని, తిరిగి తెలంగాణ రాష్ట్రంలో మీడియా అకాడమీ చైర్మన్‌గా నియామకం కావడం పట్ల జర్నలిస్టులు సమస్యలు పరిష్కారం కానుందాన్ని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వి.నర్సింహ్మా, ఎన్.యాదిరెడ్డి, పి.జహంగీర్, సీహెచ్.శ్రీనివాస్, వై.గోవర్ధన్‌రెడ్డి, ఎస్.శివకుమార్, ఎం.నరేందర్, వై.మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# అలయాలు మానసిక వికాస కేంద్రాలు

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్)

*మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*

అలయాలు మానసిక వికాస కేంద్రాలుగా నిలుస్తాయని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలం చిల్లాపురంలో శ్రీసీతారామ సమేత లక్ష్మణ, అంజనేయ అలయ యంత్ర ప్రతిష్టా మహోత్సవంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని అలయ కమిటి చైర్మన్ పాతునూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అలయ కమిటి చైర్మన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ



మండలంలోని చిల్లాపురంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ సీతారామ సమేత అంజనేయ, గణపతి, కీర్తధ్వజ, విగ్రహా, యంత్ర ప్రతిష్ట మహోత్సవాలు ఈనెల 24 నుండి 26 వరకు నిర్వహించినట్లు తెలిపారు.



క్రమశిక్షణతో కూడిన జీవనానికి ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలన్నారు. గౌరవ అధ్యక్షులు సాతునూరి అంజయ్య-చిలుకమ్మ అధ్వర్యంలో సుమారు 5వేల మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కర్నాటి రమేష్, డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూలక వేణుగోపాల్‌రెడ్డి, మాజీ జిల్లా రైతుబంధు అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు పాతనూరి అంజయ్య, అలయ కమిటి ఉపాధ్యక్షులు కోట్ల శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి జానపాటి శ్రీను, కార్యదర్శి అనుముల శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి మల్లికంటి రేణుబాబు, బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, అనుముల సైదయ్య, మల్లికంటి వెంకటేశ్వర్లు, మోదాల బాలయ్య, బొడ్డుపల్లి లక్ష్మీనారాయణ, లింగారెడ్డి, జానపాటి విక్రమ్, కంచనపల్లి శ్రీనివాస్, సైదాచారి, సైదులు, మాజీ ఎఎంసి డైరెక్టర్ గందె రాము తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించండి

## మిర్యాలగూడ ఎంపిపి సరళహన్మంతరెడ్డి

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*

గ్రామాల్లో నీటి కొరత ఏర్పడకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో వాటర్‌గ్రిడ్ అధికారులు, పంచాయతీల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులతో తాగునీటి సరఫరాపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం అమె మాట్లాడుతూ గ్రామాల్లో స్కీం బోర్లు, చేతి పంపులలో భూగర్భ జలాలు అడుగంటి తాగునీటి సమస్యలు ఉప్పన్నమవుతున్నాయని, వాటిని అధిగమించేందుకు పైప్‌లైన్‌లో లీకేజీలు, గేట్‌వాల్స్‌ను ఏర్పాటు చేయడం, అవసరమున్న చోట గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకుల ద్వారా తాగునీటి సరఫరా చేయాలన్నారు. అదే విధంగా మిషన్ భగీరథ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ద వహించాలన్నారు. నీరు వృదా అరికట్టేందుకు ప్రజల్లో అవగాహన



కల్పించడంతో పాటు విద్యుత్‌శాఖ అధికారుల సహకారంతో త్రీఫేస్ కరెంట్ ఉండేలా చూడాలన్నారు. తాఎండల తీవ్రతతో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని, అధికారులు ముందస్తు పర్యవేక్షణతో నీటి సమస్య పరిష్కారం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, అర్‌డబ్ల్యుఎస్ డిఈ సంతప్‌కుమార్, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అమృత్ భారత్ పథకం కింద మిర్యాలగూడ రైల్వేస్టేషన్

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వ అమృత్ భారత పథకం కింద మిర్యాలగూడ రైల్వే స్టేషన్ ఎంపిక చేయడం పట్ల మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) హర్షం వ్యక్తం చేశారు. సోమవారం అమృత్ భారత్ పథకం కింద ఎంపికైన రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులను ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మిర్యాలగూడ నుండి నిత్యం 3వేల మంది వరకు ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారని, స్టేషన్‌కి వచ్చి పోయే ప్రయాణికుల సౌకర్యార్థం రోడ్డు వెడల్పు, తాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యం తదితర అభివృద్ధి పనులు చేపట్టం సంతోషదాయమన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు



భార్గవ్, డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, రైల్వే స్టేషన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ టౌన్‌హాల్ అభివృద్ధి పనుల సలహా కమిటి

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ టౌన్‌హాల్ అభివృద్ధి పనుల సలహా కమిటి సమావేశం సోమవారం పట్టణంలోని టౌన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్‌హాల్ అభివృద్ధి కోసం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోటి రూపాయలతో టౌన్‌హాల్, ప్రహరీగోడ, వంటగది, టౌన్‌హాల్ సమావేశంహాల్‌లో నీటి నిర్వహణలో ఉన్న శబ్ద కాలుష్యాన్నిసరి చేయడం, పార్కింగ్ స్థలం ఏర్పాటు గురించి చర్చించడం జరిగింది. అలాగే టౌన్‌హాల్ సుందరీకరణతోపాటు క్రైస్తవుల స్మశానవాటిక నిధులను రూ.50 లక్షలుఖర్చు చేయడం విషయం గురించి సమావేశంలో సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, మాజీ మున్సిపల్‌చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, ముడెం గోపిరెడ్డి, గజ్జి ప్రభాకర్, కెవిఎన్.మూర్తి, గల్లా వెంకటేశ్వర్లు, గొట్టెరామయ్య, ఈడ్పుగంటి సుబ్బారావు, అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, బాచిమంచి చంద్రశేఖర్, అనంతరాములు, శ్రీనివాసరావు, రామారావు, అబ్దుల్ మజీద్, దామోదర్‌రెడ్డి, రాంరెడ్డి, నరేందర్‌రెడ్డి, నిజాముద్దీన్ పాల్గొన్నారు.



# అలరించిన మోహిని భస్మాసుర నృత్యనాటక ప్రదర్శన



*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని ఫణిగిరి గట్టుపై వేంచేసియున్న శ్రీసీతారామచంద్రస్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం సీనియర్ కళాకారుడు దొంతగాని సత్యనారాయణగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మోహినీ భసా ్మసుర నృత్యనాటక ప్రదర్శన భక్తులను అలరించింది. ఈ ప్రదర్శనకు పెద్ద ఎత్తున కళాభిమానులు, భక్త మహాజనులు, ప్రజలు విచ్చేసి కళాప్రదర్శనను వీక్షించి ఆనందించారు. కళ కళ కోసం కాదు ప్రజలకోసం అనే నానుడిని నిజం చేస్తూ ప్రజలను తమ కళాప్రదర్శనలతో ఆకట్టుకొని ఆబ్బురపరిచిన దొంతగాని కళాబృందాన్ని ప్రజలు అభినందించారు. అనంతరం ఆలయ ఈవో గు జ్జుల కొండారెడ్డి కళాకారుడు దొంతగాని సత్యనారాయణను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు జొన్నలగడ్డ గోవిందు, వెంకటేశ్వర్లు, భద్రాచలం, నాంజి, సుధీర్, అఖిల, సుకన్య, శ్వేత, రేణుక, మురళి, శ్రీహరి, నాయుడు తదితర కళాకారులు పాల్గొన్నారు.

# ఉత్తమ్ సహకారంతో రూ.3 కోట్లతో అభివృద్ధి పనులు

*పాలకీడు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



రా ష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో పాలకీడు మండలంలో అభివృద్ధి పనులకు రూ.3 కోట్లు మంజూరు చేసినట్లు పాలకవీడు ఎంపిపి భూక్య గోపాల్, జడ్‌పిటిసి బుజ్జి మోతీలాల్, మండల పార్టీ అధ్యక్షుడు ఎన్‌వి.సుబ్బారావులు అన్నారు. సోమవారం మండలంలోనిజాన్‌పహాడ్ గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజిఎస్ నుండి మంజూరైన రూ.25లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. స్థానిక శాసనసభ్యులు, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేయూతతో పాలకీడు మండలంలో శరవేగంతో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. మండల సర్వతోముఖాభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్న మంత్రి ఉత్తమ్‌కు మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోతు మోతీలాల్‌నాయక్, నాయకులు నరసింహారావు, జ్యోతి, కూరపాటి శ్రీను, నాగయ్య, శ్రీను, శ్రీకాంత్, శేషు, సైదులు, రామకృష్ణరాజు, సీతయ్య, స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్, పంచాయితీ కార్యదర్శి మధు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామి కూలీల పెండింగ్ వేతలాలు వెంటనే చెల్లించాలి

## వ్యకాస నాయకులు ధనుంయ్ నాయుడు

పెన్‌పహాడ్,26ఫిబ్రవరి,ప్రభాతవార్త : గత రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ్ నాయకుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలో ఉపాధి కూలీల పని జరిగే ప్రదేశానికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పని ప్రదేశాలలో త్రాగు నీరు లేదని,ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచాలని,గర్భిణిలకు ,వికలాంగులకు చేయగలిగే పనులు మాత్రమే చూపించాలన్నారు. పని ప్రదేశాలలో కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు. 200ల రోజుల పని దినాలు కల్పించాలని, రోజువారి వేతనం 700 అందేలా చర్యలు చేపట్టాలని,బడ్జెట్‌లో నిధులు పెంచాలని



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, రాష్ట్ర రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు కత్తి శ్రీనివాస్, యల్లబోయిన సింహాద్రి, ఉపాధికూలీలు కౌసల్య, సైదమ్మ,అలివేలు,తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నూతనకల్,26ఫిబ్రవరి,ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులనుండి పది లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడునడ పనులకు తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని ,గ్రామాలన్ని సస్య శామలం అవుతాయన్నారు. గ్రామస్తులు హైవే రోడ్డునుండి ఎస్సీ కాలనీ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, తుంగతుర్తి మార్కెట్ కమిటి చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ యాదవ్, నాయకులు గుర్రంసత్యనారాయణ, జలగం యోగానందం, నారగాని యాకస్వామి,



పిఎసిఎస్ డైరెక్టర్ పసుల వెంకన్నయాదవ్,లింగాల వెంకన్న, డాక్టర్ కృష్ణయ్య, అనంతుల నాగలింగం,లింగాల రాములుగౌడ్, ఇంజమూరి అప్పయ్య, అబ్బాస్, జనార్ధన్, లింగయ్య ,ఎంపిడివో సునీత, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపివో శశికళ, పంచాయతీ కార్యదర్శి సత్యవతి, పాల్గొన్నారు.

# గృహజ్యోతి పథకానికి అర్హులైన వారందరికీ ఉచిత కరెంట్

## హుజూర్‌నగర్‌లో 53,448, కోదాడలో 59,754 దరఖాస్తులు

## - త్వరలోనే 200 యూనిట్ల ఉచిత కరెంటు

## - డీఈ ఎన్.వెంకట కృష్ణయ్య

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం పేద బడుగు వర్గాల గృహాలకు 200 యూనిట్లలోపు ఉచిత కరెంటు పథకమైన గృహజ్యోతి పథకం త్వరలోనే కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో అమలు చేయడం జరుగుతుందని డీఈ ఎన్.వెంకట కృష్ణయ్య అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ డివిజన్ పరిధిలో గృహజ్యోతి పథకానికి 71,670 గృహాలకు గాను 53,448 మంది దరఖాస్తులు, కోదాడలో 82,164 గృహాలకుగాను 59,754 మంది గృహవినియోగాదారులు దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని తెలిపారు. రెండు నియోజకవర్గాలలో 73.6 శాతం మంది ఈ పథకం ద్వారా లబ్ది పొందనున్నారని తెలిపారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలలో వ్యవసాయ అవసరాల కోసం 21 గంటల నిరంతర విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుంద న్నారు.గత ంలో కన్నా 3 గంటలు అదనంగా విద్యుత్ అందించడం జరు గుతు ందన్నారు. బ్రేక్‌డౌన్ కూడా సాధ్యమైనంత వరకు తక్కువ జరుగుతుందని ఇలాంటి సమయంలో వెంటనే తిరిగి విద్యుత్ పునరుద్దరణ చేస్తున్నట్లు తెలిపారు. హుజూ ర్‌నగర్‌లో గత ఏడాది జనవరిలో వ్యవసాయ విద్యుత్ కోసం 51మంది



అప్లికేషన్‌లు ఇవ్వగా ఈ ఏడాది 513 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. విద్యుత్‌సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సంబంధిత అధికారులకు గానీ, సబ్‌స్టేషన్‌లకు గానీ కాల్ చేయడం ద్వారా విద్యుత్ సరఫరా తిరిగి పునరుద్దరించడం జరుగుతుందని ప్రభుత్వం నిర్దేశించిన విధంగా విద్యుత్ అధికారులు పనిచేయాలని సూచించారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక జాతరలు

వేములపల్లి ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతికి ప్రతి బింబం జాతరలు అని మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. వేములపల్లి మండలం గ్రామ శివారులో కొలువైన యాదవుల ఆరాధ్య దైవం శ్రీ గంగమ్మ తల్లి జాతర ఉత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు గంగమ్మ జాతరకు హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ బీఆర్ఎస్ పార్టీ వేములపల్లి, మాడ్గులపల్లి మండల అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, వేములపల్లి గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్, గురువయ్య, నాగవెల్లి శంకర్ పాల్గొన్నారు.



# పెరక కొండారంలో అన్నను హత్య చేసిన తమ్ముడు

శాలిగౌరారం ప్రభాతవార్త: నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం పెరక కొండారం గ్రామంలో అన్నను హత్య చేసిన తమ్ముడు. వివరాల్లోకి వెళితే చర్లపల్లి రాంబాబు, చర్లపల్లి నవీన్ ఇద్దరు అన్నదమ్ములు, వీరికి కొద్ది కాలం నుండి కుటుంబ తగాదాలు నడుస్తున్నాయి. ఈ నేపద్యంలో రాంబాబును అతని తమ్ముడు నవీన్ సోమవారం మధ్యాహ్నం కత్తితో నరికి హత్య చేశాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారిస్తున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.



## సూర్యాపేట వార్త

# చెట్ల నరికివేతతో పర్యావరణానికి చేటు

మోతె,26ఫిబ్రవరి,ప్రభాతవార్త : 



రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు లక్షల రూపాయలు వెచ్చించి ప్రకృతివనం పేరుతో చెట్లను పెంచుతుంటే మరోపక్క గుర్తు తెలియని దుండగులు చెట్ల నరికివేతరకు పాల్పడుతున్నారు. దీంతో పర్యావరణం దెబ్బతింటుంది.ఇందుకు తాజాగా మండల పరిధిలోని తుమ్మగూడెం గ్రామంలో ఉన్న పల్లె ప్రకృతి వనంలో ఏపుగా పెరిగిన చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికారు. దీంతో గ్రామ కార్యదర్శి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎవరైనా ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మృతురాలి కుటుంబానికి చేయూత

నూతనకల్,26ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన నెల్లుట్ల రాములమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, సోమవారం తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం తుంగతుర్తి మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ గాజుల తిరుమల రావు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి క్వింటా బియ్యం ఆర్థిక చేయూతగా అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు వెంకన్న, మాజీ రైతు కోఆర్డినేటర్ తూముల వెంకటేశ్వర్‌రావు, మాజీ వార్డు మెంబర్ గాజుల ఉపేందర్,సీనియర్ నాయకులు బొడునడ సూరయ్య, బొడ్డు లక్ష్మయ్య, నెల్లుట్ల మల్లయ్య,నెల్లుట్ల సోమయ్య,పిట్టల జానయ్య,బబంటు శ్రీనివాస్,బంటు సతీష్,గాజుల ఆంద్రయ్య, గాజుల వెంకటేశ్వర్లు,గాజుల అమృతయ్య, గాజుల సుందరయ్య, గాజుల మధు, మల్లెబోయిన ప్రవీణ్,బయ్య లింగయ్య,బయ్య వెంకన్న,తదితరులు పాల్గొన్నారు

# గంగమ్మతల్లి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

వేములపల్లి ప్రభాతవార్త:



వేములపల్లి మండల కేంద్రం శివారులో యాదవుల ఆరాధ్య దైవంగా పూజలందుకుంటున్న శ్రీ గంగమ్మ తల్లి జాతర ఉత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. గంగమ్మ జాతరలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్‌లు పాల్గొని గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, పాదిల శ్రీనివాస్, ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య, ఋసిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు నగవెల్లి మధు, రవీందర్ రెడ్డి, ఎలే నాగేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, పళ్ళ వెంకటయ్య, జగదీష్ యాదవ్, వైఎస్ఆర్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి : ఎంపిపి

**వీణవంక, ప్రభాత వార్త:**

గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి అన్నారు. సోమవారం వీణవంక మండల కేంద్రంలోని ఎంపిపి కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి గణేష్ ను ఎంపిటిసి రాంచందర్



ను నిలదీయగా, మామిడాలపల్లి, లస్మక్కపల్లి నీటి సమస్యను తీర్చాలని ఎంపిటిసి రజితలు ప్రశ్నించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ మన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి త్రాగునీటి ఎద్దడిని తీర్చడానికి కోటి రూపాయలు కేటాయించారని, గ్రామాల్లో తాగు నీటి ఎద్దడిని తీర్చడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సూచన మేరకు పనులు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో తహాశీల్దార్ తిరుమల రావు, మండల పరిషత్ అధికారి ప్రభాకర్, ఎంపిటిసి సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి నివారణకై ముందస్తు సమీక్ష సమావేశం

## స్పెషల్ ఆఫీసర్లు, పంచాయితీ కార్యదర్శులు, పంపు ఆపరేటర్లకు సూచనలు

**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండలంలోని పదిహేడు గ్రామాలకు రానున్న వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి నివారణకై తీసుకోవాల్సిన చర్యలు గురించి ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయితీ కార్యదర్శులు, పంపు ఆపరేటర్లతో సోమవారం రోజున మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన ముందస్తు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామాల్లో త్రాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా, నిర్లక్ష్యం వహించకుండా సకాలంలో నీటిని అందించాలన్నారు. గ్రామాల్లో నీటిని వృధా చేయకుండా పంపు ఆపరేటర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, నీటి పంపిణీ విషయంలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకురావాలన్నారు. మంచినీటి ట్యాంకులను నిత్యం శుభ్రంగా ఉంచాలని, పరిమితి ప్రకారం ట్యాంకుల్లో నీటిని నింపి వీధుల వారిగా నీటిని వదలాలని, చివరి ఇంటి వరకు నీటిని అందించాలని, నల్లా కనెక్షన్‌లకు ఆన్ ఆఫ్ బిగింపులను అమర్చేలా చూడాలని ఎంపిడీఓ మధుసూదన్ పంపు ఆపరేటర్లకు సూచించారు. నీటి సరఫరా విషయంలో పంచాయితీ కార్యదర్శులకు సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని వారు కోరారు. ాడకుండా టైమ్ లిమిట్ పెట్టాలని, ఎప్పుడు పడితే అప్పుడు బోర్లు వాడకుండా చూడాలన్నారు. వివిధ గ్రామాల్లో



నీటి పంపిణికి సంబంధించిన పలు సమస్యలను అధికారుల దృష్టికి వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, ఎంపిటీసీలు మిట్టపల్లి మల్లేశం, పెసరి జమునలు తీసుకువెళ్ళారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ ఇప్ప నరేందర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వినయ్‌సాయి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, ఎంపిడీఓ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపాద రావు జయంతిని అధికారికంగా ప్రకటించడంపై కాంగ్రెస్ నేతల హర్షం



**ముత్తారం, ప్రభాతవార్త.**

స్వర్గీయ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి వేడుకలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు ప్రకటన చేయడంపై ముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మాట్లాడారు. శ్రీపాద రావు మంథని నియోజక వర్గంతోపాటు రాష్ట్రాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడ్డారని అన్నారు. అలాంటి మహనీయుని జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు ప్రకటన చేయడంపై హర్షం ప్రకటించారు. అంతేగాకుండా ఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుంచి 6 కోట్ల రూపాయల నిధులతో సిసి రోడ్లను ముత్తారం మండలానికి మంజూరు చేయడం పట్ల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావుకు పార్టీ కార్యాలయంలో శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, కాంగ్రెస్ నాయకులు గాదం శ్రీనివాస్, బుచ్చం రావు, కోల విజయ్ గౌడ్, ఎడవేన సంపత్ తదితరులున్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

ముస్తాబాద్ మండలంలోని కెజిబివి, టిఎస్ఎంఎస్, జడ్పిహెచ్ఎస్, అన్ని ప్రైవేట్ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు స్ట్రెస్ మెనేజ్ మెంట్ అండ్ అవైర్నేస్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. సైక్యార్టిస్ట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గీతాంజలి ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహణ కల్పించారు. పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులు ఆందోళనకు, ఒత్తిళ్లకు గురి కావద్దని, తరగతి గదుల్లో ఉపాధ్యాయులు బోధించిన వాటిని ప్రశాంతంగా పరీక్షల్లో వ్రాయాలని సూచించారు. కార్యక్రమంలో ఎఎన్ఎం మణెమ్మ, ఆశా వర్కర్లు జ్యోతి, వకుల, పోలీసు శాఖ, వైద్య, పాల్గొన్నారు.

# పాముకాటుతో ఆవు మృతి



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండలం ముస్తాఫనగర్ గ్రామానికి చెందిన కొక్కు వెంకటి అనే రైతు ఆవు సోమవారం పాముకాటుకు గురయింది. ఎప్పటి మాదిరిగా పొలం వద్ద ఉన్న ఆవు పాముకాటుకు గురయి మృతి చెందినట్లు తెలిపారు. పొట్టతో ఉన్న ఆవు పాముకాటుతో మృతిచెందడంపై రైతు కుటుంభికులు రోదిస్తు విలపించారు. దాదాపు రూ. 40వేల విలువ గల ఆవు మృతిచెందగా ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరారు.

# బిజెపితోనే దేశాభివృద్ధి

## మోడీని మరోసారి ప్రధానమంత్రిగా చేద్దాం

**ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

బిజెపి పాలనలోనే భారతదేశ అభివృద్ధి జరుగుతుందని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి పేర్కొన్నారు.భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ చేపట్టిన విజయ సంకల్ప యాత్రలో భాగంగా జగిత్యాల నియోజకవర్గం కల్లెడ నుండి బయలు దేరి పట్టణంలో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్య అతిథులు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ప్రసంగించారు.సందర్భంగా మాట్లాడుతూ బారతదేశ అభివృద్ధి చెందాలంటే మరోసారి బిజెపి ప్రభుత్వమే అధికరణకు రావాలని అందులో భాగంగానే ప్రతి ఒక్కరు బిజెపి మద్దతు తెలిపి మోడీని మూడోసారి ప్రధానమంత్రి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యానారాయణరావు,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జీ డా.భోగ శ్రావణి,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్నేహితుడి కుటుంబానికి 11వేలు ఆర్థిక సహాయం అందజేత

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన శ్రావణ్ కుమార్ సిఆర్‌పిఎఫ్ జవాన్ ఇటీవలే ప్రమాదవశాత్తు రైలు కిందపడి మృతి చెందగా 2003 - 2004 విద్యా సంవత్సరం పదవ తరగతి శ్రావణ్ తోటి స్నేహితులు శ్రావణ్ కుటుంబ సభ్యులకు 11వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. శ్రావణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రావణ్ కుమార్ కుటుంబానికి వారి సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తల్లిదండ్రులకు మనో ధైర్యాన్ని కల్పించారు. శ్రావణ్ తో గడిపిన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. అతని మరణం పట్ల బాధాకరం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 2003 - 04 పదవ తరగతి విద్యార్థులు, కుటుంబీకులు పాల్గొన్నారు.

# క్లాస్‌మెట్ కుటుంబానికి అండగా నిలిచిన ఆనాటి తరగతి విద్యార్థులు

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అజ్జూమియా వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం అందుకున్న 1995 - 96 బ్యాచ్ కు చెందిన ఆనాటి విద్యార్థులు ఎండి. సాహెబ్ హుస్సేన్, కర్ర కుమార్ రెడ్డి, తాటిపాముల శ్రీనివాస్, గట్టు వీరస్వామి, పైడిమల్ల శ్రీనివాస్, కె. కుమారస్వామి, సురేష్ లు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి 20 వేల రూపాయలను మృతుని కుటుంబానికి అందించి అండగా నిలిచారు.

# బ్రాహ్మణపల్లిలో వైభవంగా బొడ్రాయి ప్రతిష్ట

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో సోమవారం బొడ్రాయితో పాటు గ్రామ దేవతల ప్రతిష్ట వైభవంగా జరిగింది. గత రెండు రోజులుగా బొడ్రాయి, గ్రామ దేవతల ప్రతిష్ట మహోత్సవం వేద పండితుడు జగదీశ్వర శర్మ బృందం ఆధ్వర్యంలో పూజలు కొనసాగగా మూడవ రోజైన సోమవారం వందలాది భక్తుల నడుమ వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి భూ లక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి, పోచమ్మ తల్లి విగ్రహాలను ప్రతిష్టంచారు. బ్రాహ్మణపల్లి గ్రామంలో సోమవారం గ్రామ దేవతల ప్రతిష్ట మహోత్సవం అనంతరం సాయంత్రం గ్రామంలోని మహిళలంతా నెత్తిన బోనాలను ఎత్తుకొని డప్పుచప్పుళ్ళ మధ్య గ్రామ చివర గల పోచమ్మ గుడి వద్దకు చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకుని నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కర్ర విజయ భగవాన్ రెడ్డి, మాజీ సర్పంచ్ గాజుల ప్రసన్న, మాజీ ఉప సర్పంచ్ రెడ్డి శరత్ రెడ్డి తో పాటు ఉత్సవ కమిటి సభ్యులు రాజయ్య, ముడికే కుమార్, అమ్ముల రాజు, గాజుల రామ్ తో పాటు పాల్గొన్నారు.

హుజూర్ నగర్ వార్త

# సోమప్పలో శివరాత్రి ఏర్పాట్ల పరిశీలన

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం సోమవరం గ్రామపంచాయితీ పరిధిలోని చారిత్రాత్మక సోమప్ప దేవాలయంలో మార్చి 8న మహా శివరాత్రి సందర్భంగా నిర్వహించే ఉత్సవఏర్పాట్లను సోమవారం ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పరిశీలించారు. శివరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ం ఆవరణలో శామియానాలు, త్రాగునీరు ఏర్పాటు, ఆలయ సమీపంలో ద్విచక్ర వాహనాలు, కార్ల పార్కింగ్, వివిధ దుకాణాల సముదాయాల ఏర్పాటు, బూర్గుల తండా నుండి సోమప ్ప ఆలయం వరకు ట్రాఫిక్ స్థంభించకుండా నివారణ, మూసీనదిలో భక్తులు పుణ్యస్నానాలు చేసే విధంగా ఏరా ్పట్లను పర్యవేక్షించారు. ఏర్పాట్ల ను పర్యవేక్షించిన వారిలో నేరేడుచర్ల మున్సిపల్ కౌన్సిలర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి, ఎస్ఐ రవీంద్రనాయక్, మండల ఆర్య వై శ్య సంఘం అధ్యక్షులు రాచకొండ రామ్మోహన్‌రావు, ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రి, మాలోతు వెంకట్‌రామ్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు కట్ట రామా రావు, తాళ్ల



సురేష్‌రెడ్డి, కొణతం కృష్ణారెడ్డి, సిద్ధపంగ రామకృష్ణ, గోవింద్, కట్ట గణేష్‌రెడ్డి, కొణతం చిన సీతారాంరెడ్డి, పోలిశెట్టి వినయ్, మచ్చ శ్రీను, సైదులు, చిత్తనూరి సత్యనారాయణ, పెండెం సైదులు, పగిడిమర్రి సోములు, మాలోతు బాలమణి, ప్రసాద్, అజయ్, కృష్ణారావు, సంజీవరెడ్డి, గోవర్ధన్, ఎం.ఎ.గఫార్, స త్తార్, ఛార్లెస్, ప్రముఖ వ్యాపారవేత్తలు గోళ్ల సుధాకర్, మాశెట్టి మోహన్, నిమ్మగడ్డ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## డబ్ల్యుటివో నుండి భారత్ బయటకు రావాలని నిరసిస్తూ మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

రైతులు, కార్మికుల హక్కులను కాలరాస్తూ డబ్ల్యుటివో ఆదేశాల మేరకు మోడీ ప్రభుత ్వం అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ భారత్ డబ్ల్యుటివో నుండి బయటకురావాలని డిమాండ్ చేస్తూ నేరేడుచర్లలోని ప్రధాన కూడలి వద్ద సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ భారత ప్రభుత ్వం డబ్ల్యుటివోలో సభ్యత ్వం కలిగి ఉండటం వల్ల దాని ఆదేశానుసారం ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటీకరణ చేస్తూ అదేవిధంగా రైతులకు గిట్టుబాటు ధర లేకుండా నల్ల చట్టాలను చేస్తూ, కార్మికుల లేబర్ కోడ్‌లను రద్దుచేస్తూ 8గంటల పనిని 12 గంటలు చేసే విధంగా నాలుగు చట్టాలను రూపొందించి అటు కార్మికులు, ఇటు రైతులు, మరోపక్క నగటు జీవి జీవించలేని పరిస్థితినిమోడీ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. గత 4 సంవత్సరాల క్రితం నల్ల చట్టాలను రద్దు చేయాలని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో 13 నెలలు ఎండనక, వాననక చలిని సైతం లెక్కచేయకుండా మొక్కవోని దీక్షతో ధర్నాలు, నిరాహార దీక్షలు, నిరసనలు తెలియజేస్తే, 750 మంది రైతు లు మరణిస్తే మోడీ నల్ల చట్టాలను రద్దు చేస్తానని, పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తానని రైతులకు హామీ ఇవ్వడంతో అప్పటికీ సమ్మె విరమించుకున్నారు కానీ ఇచ్చి న మాట తప్పి నేటికీ నల్ల చట్టాలు రద్దు చేయకుండా, పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా కాలయాపన చేస్తుంటే తిరిగి రైతులు మళ్లీ ధర్నాకు సిద్ధపడి ఢిల్లీ సరిహద్దుల్లో సమ్మె చేయడానికి వస్తుంటే హర్యానా ప్రభుత్వం మోడీ ఆదేశాల



మేరకు రైతుల మీద కాల్పులు జరిపి యువరైతు మరణానికి కారణమైంది. దానిలోభాగంగానే ఈ రోజు దేశవ్యాప్తంగా ఎస్‌కెఎం పిలుపు మేరకు మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ డివిజన్ మాస్‌లైన్ కార్యదర్శి వాస పల్లయ ్య, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పివైఎల్ జిల్లా నాయకులు వాసా కరుణాకర్, పిఓడబ్ల్యు నాయకులు మరియమ్మ, సత్యక్క, పావని, లక్ష్మి, పిఓడబ్లు ్య మహిళ మండల నాయకురాలు మరియమ్మ, చెన్నమ్మ, కొండ సోమమ్మ, పిఓడబ్ల్యు టౌన్ కన్వీనర్ మల్లేశ్వరి, మాలాంబి, రంగయ్య, దుర్గమ్మ, సయ్యద్, కోటమ్మ, బుచ్చమ్మ, కావ్య, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపిన సహస్ర

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలో నేరేడుచర్ల మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన ఎశమల్ల సహస్ర ప్రతిభ కనబరిచి తెలంగాణ జట్టును మొదటిస్థానంలో నిలిపి ప్రశంసలు పొందింది. ముకుందాపురం గ్రామానికి చెందిన ఏశమల్ల చంద్రమోహన్ ప్రైవేట్ ఉద్యోగి. ఆయన కూతురు సహ స్ర హైదరాబాద్‌లోని హ యత్ నగర్‌లో శ్రీవశిష్ట జూనియర్ కళాశాలలో బైపిసి ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్య నభ్యసిస్తుంది. బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో ఆదివారం జరిగిన 41వ జాతీయ బేస్‌బా ల్ పోటీలలో సహస్ర సారథ్యంలో తెలంగాణ బేస్‌బాల్ జట్టు జాతీయస్థాయి పోటీల్లో గోల్డ్ మెడల్






సాధించింది. సహస్ర విశేష ప్రతిభ చాటి తెలంగాణ జట్టును ప్రథమ స్థానంలో నిలిపింది. జాతీయస్థాయి క్రీడా పోటీలలో ప్రతిభ చాటడం ముకుందాపురం గ్రామానికి గర్వకారణమని గ్రామస్థులు అభినందించారు. భవిష్యత్‌లో సహస్ర సారథ్యంలో తెలంగాణ జట్టు మరిన్ని విజయాలు మరిన్ని పతకాలు సాధించాలనిఆకాంక్షించారు.

## వైభవంగా స్వామివారికి చక్రస్నానం

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని ఫణిగిరి గట్టుపై వేంచేసియున్న శ్రీసీతారామచంద్రస్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం స్వామివారికి చక్రస్నానం వైభవంగా నిర్వహించారు. స్వామివారిని పట్టు వస్త్రాలు, తులసిమాలలతో అలంకరించి వేదపఠనం చేశారు. వేదాంతం మోహనకృష్ణమాచార్యులు వేదపారాయణాలను గానం చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సప్తస్వర శ్రీనివాస భజనమండలి వారు పాటలతో భక్తులను అలరించారు. అదేవిధంగా రంగస్థల కళాకారుల సంఘం నిర్వాహకులు దొంతగాని సత్యనారాయణ బృందం ప్రదర్శించిన డ్యాన్స్ బేబి డ్యాన్ ్స కార్యక్రమం యువకులను ఉత్సాహపరిచింది. రాత్రి బలిహరణ, పూర్ణాహుతి



జరిపి దోపు ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో దేవాలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి, ప్రధాన అర ్చకులు నర్సింహాచార్యులు, భాస్క రాచార్యులు, స్థానాచార్యులు దామోదరాచార్యులు, రామకృష్ణమాచార్యులు, జగన్నాధాచార్యులు, కళాకారులు కంబాల శ్రీనివాస్, వెంకట శివ, వెంకటరామయ్య, భక్తులు గుండా రమేష్, పొనుగుపాటి వాసుదేవరావు, శ్రీనివాస్, సీత తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 27న మంగళవారం ఉదయం 11గం.లకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి లక్కుమళ్ల జ్యోతిభిక్షం అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎండివో డి.సోమసుందర్‌రెడ్డి సోమవారం తెలిపారు. ఈ సమావేశానికి సకాలంలో ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు, గ్రామపంచాయితీ ప్రత్యేక అధికారులు, మండలస్థాయి అధికారులు హాజరు కావాలని కోరారు.

## శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

మేళ్లచెరువు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

స్థానిక ఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా ఏకాదశ మహాన్యాసపూర్వక రుద్రా భిషేకములు, బిల్వ అర్చనలు, హారతులు, అన్న ప్రసాదవితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమా లలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా స్వామివారి కళ్యాణం

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండలపరిధిలోని శ్రీఆదివరాహలక్ష్మినరసింహ వేణుగోపా లస్వామి దేవస్థానంలో శ్రీరుక్మిణి సత్యభామ గోదాసమేత వేణుగో పాలస్వామివారి కళ్యాణంసోమవారం అత్యంత వైభవంగా కన్నులపండువగా నిర ్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు హరీష్ కుమారాచా ర్యులు, మేఘశ్యామ్, యశస్విని. కిరణ్, రమేష్, భక్తులుపాల్గొన్నారు.

## విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

ఈనెల 29న హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ప్రారంభమవుతున్న బిజెపి విజయసంకల్ప యాత్రను విజయవంతం చేయాలని భారతీయ జనతాపార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని బిజెపిపార్టీ కార్యాలయంలో విజయసంకల్ప యాత్ర సన్నాహక సమావేశాన్ని పట్టణ పార్టీ అధ్యక్షులు ఇంటి రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బొబ్బా భాగ్యరెడ్డి మాట్లాడుతూ దేశం కోసం మోడీ, మోడీ కోసం మనం అనే ని నాదంతో ముందుకు సాగుతూ నల్లగొండ పార్లమెంట్‌లో బిజెపి జెండాను ఎగురవేసి ప్రధాని మోడీకి బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ ్చారు.బిజెపినాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలన్నారు.ఈ సమావేశంలోహుజూర్‌నగర్ అసెంబ్లీ ఇంఛార్జ్ శ్రీలతారెడ్డి, జిల్లా ఓబిసి మోరా ్చ అధ్యక్షులు నరేష్‌గౌడ్, సతీష్, కార్తీక్, జిల్లా, మండల,బూత్ నాయకులు పాల్గొన్నా రు.



# నీటి ఎద్దడి సమస్య లేకుండా చూడాలి: ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి

*కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాలల్లో వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో నీటి ఎద్దడి సమస్య లేకుండా నీటి సమస్య పరిష్కారానికి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులకు, కార్యదర్శులకు సహకరించి ప్రజలందరికి నీటి సమస్య లేకుండా చూడాలని అన్నారు. సోమవారం కార్యాలయంలో ఎంపీపీ సమావేశం నిర్వహించి మాట్లాడుతూ కొండమల్లేపల్లి మండలంలో మౌలిక వసతుల కల్పన విద్య, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమలు, రోడ్లుభవనాలు, గ్రామీణాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై నెలకొన్న పలు సమస్యల పరిష్కారంపై సమావేశం నిర్వహించారు. గ్రామాలలో ప్రజలకు కావలసిన వసతులపై గ్రామ ప్రత్యేక అధికారులు గ్రామాలల్లో పర్యటించి ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వివిధ గ్రామాలల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజలకు దగ్గరంగా ఉంటూ ప్రజా సమస్యలపై అధికారులకు సూచించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు రాణిరాజునాయక్, సుమలత, భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు,



యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్యానాయక్, రమావత్ లాలునాయక్, ఇస్లావత్ శంకర్‌నాయక్, రమావత్ మదునాయక్, చండూరు వెంకటేశ్వర్లు, వస్కుల బక్కులు, కందుల వెంకట్‌రెడ్డి, రవి, సుక్యనాయక్, మల్లేష్‌యాదవ్, సేవనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగలు భక్తి భావాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొదిస్తాయి

*శాలిగౌరారం ప్రభాతవార్త:*

గ్రామ దేవతల పండుగలు భక్తి భావాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొదిస్తాయని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం శాలిగౌరారం మండలం తిరుమలరాయినిగూడెంలోని శ్రీ గంగ దేవమ్మ ఆలయంలో జరుగుతున్న శివ గంగ పంచమ బ్రహ్మోత్సవాలలో ఎమ్మెల్యే మందుల సామేల్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భోనం ఎత్తుకొని ప్రదర్శన చేశారు. ఆలయ కమిటీ వారికి రూ.10వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ దేవతల పండుగలతో గ్రామాలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి, చింత ధనుంజయ్, వడ్లకొండ పరమేష్, ఆలయ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పెంబళ్ల బిక్షం, చీమల మల్లయ్య, ఉపాధ్యక్షులు సింగరి రాములు, కార్యదర్శి




చిర్రబోయిన శ్రీనివాస్, పెద్ద గొల్ల చీమల ఐలయ్య, సారె గొల్ల కడారి అంజయ్య, సభ్యులు బొల్లికొండ శ్రీరాములు, బొడ్డు పెద్ద మల్లయ్య, చీమల రామస్వామి, లింగమల్లు, సత్తయ్య, కొమరయ్య, బొల్లికొండ గణేష్, కడారి యాదగిరి, మేడబోయిన నర్సిహ్మా పాల్గొన్నారు.

# కాశీవిశ్వనాథేశ్వర స్వామి దేవస్థానానికి రూ.50వేలు విరాళం అందించిన చామల

*శాలిగౌరారం ప్రభాతవార్త:*

నల్గొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారం మండలం గురజాలలోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వనాథేశ్వర స్వామి వారిని ఆలయాన్ని దర్శించుకుని నూతన ఆలయ నిర్మాణానికి రూ.50వేలు విరాళాన్ని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి నిర్మాణంకి తన వంతు కృషి చేస్తానన్నారు. ఆలయ కమిటీ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. శ్రీ గంగా భవాని ఉమామహేశ్వర దేవస్థానం 7 నుండి 11వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాల జాతరకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి మార వేణుగోపాల్ రెడ్డి, ఎంపీటీసీ కోక యాదయ్య, మాజీ సర్పంచి గూని మల్లయ్య, మాజీ సర్పంచి ఖమ్మంపాటి వీరయ్య, అడ్వకేట్ యుగంధర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# సాగునీరు దుర్వినియోగం

## -చేపల కాంట్రాక్టర్ నిర్వాహకం

*నాగారం ప్రభాతవార్త:*

నాగారం మండల పరిధిలోని వర్ధమాను కోట శివారులో ఉన్న పెద్దిన్ చెరువులోని సాగునీటిని చేపల కాంట్రాక్టర్ దుర్వినియోగం చేస్తున్నాడని రైతులు ఆరోపిస్తున్నారు. రాత్రి సమయంలో తన అనుచరులతో తూము నుండి నీటిని విడుదల చేసి తమకు ఏమీ తెలియనట్లు వ్యవహరిస్తున్నాడని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాగునీరు వృధా అవుతుండడంతో చేతికి అందించిన పంటలు ఏమైపోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే చెరువులో నీటిమట్టం తగడ్డంతో రైతులు దిక్కు తోచని పరిస్థితుల్లో పడ్డారు. నీటి దుర్వినియోంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ నీటిని విడుదల చేస్తుంటే మీరు చూశారా అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరించారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇకపైనా పై అధికారులు స్పందించి సాగునీటి దుర్వినియోగానికి ప్పాలడుతున్న చేపల కాంట్రాక్టర్‌పై సంబంధిత మండల అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# ఎంపీడీవో, ఎంపీఓలకు వీడ్కోలు సన్మానం

*మాడ్గులపల్లి ప్రభాతవార్త:*

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మాడ్గులపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా పనిచేస్తున్న దండ జితేందర్ రెడ్డి, ఎంపీఓ రవికుమార్‌ను బదిలీ చేయడం జరిగింది. బదిలీపై వెళ్లిన ఎంపీడీఓ, ఎంపీఓలను సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వీడ్కోలు సన్మానం ఏర్పాటు చేసి ఇరువురికి శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పోకల శ్రీవిద్యరాజు, జెడ్పిటిసి పుల్లెంల సైదులు, జెడ్పి కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ మోసిన్ అలీ, మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# తుంగతుర్తి




# రేపు ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభం

*కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:*

ఈనెల 28 నుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నందున పరీక్ష సమయంలో ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు జీరాక్స్ కేంద్రాలను విధిగా మూసి వేయాలని ఎస్ఐ రాంమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉంటున్నందున పరీక్ష కేంద్రాల సమీపంలో గుంపులు, గుంపులుగా ఉండరాదని అన్నారు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# మెడివిజన్ సహాకారంతో పేదలకు ఉచిత కంటి శిబిరం

*తుంగతుర్తి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:*



తుంగతుర్తి మండల కేంద్రంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మేడివిజన్ హాస్పిటల్ సహాకారంతో కోఆర్డినేటర్ ఏడుకొండల్ సిబ్బంది ఆధ్వర్యంలో సుమారు 51మంది ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు పాలవరపు సంతోష్ మాట్లాడుతూ మెడివిజన్ సహకారంతో ఇటువంటి మంచి కార్యక్రమాన్ని చేయడం మనందరి అదృష్టమని అన్నారు. సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగ సంఘం మండల నాయకులు కాసా మల్లయ్య, ఓరుగంటి సత్యనారాయణ, పుల్లయ్య, ఓరుగంటి అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

*పెద్దవూర, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో సోమవారం సుపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సీఎంగా ఆర్ శ్రీధర్, డీప్యూటీ సీఎంగా రమేష్, ఎమ్మెల్యేగా పవన్‌కళ్యాణ్, కమిషనర్‌గా సత్తిబాబు, కలెక్టర్‌గా శర్మన్, డీటీడీవోగా దేవదాసు, ఎసీఎంగా అంజిబాబు, ప్రధానోపాధ్యాయులు అంజీలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎండీ బాలాజీ, ఉపాధ్యాయులు రామ్‌రెడ్డి, షబ్బీర్, సైదులు, శ్రీనునాయక్, సంధ్య, షాహిద్‌బేగం, రామయ్య, శాంతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి

*నాగారం, ప్రభాతవార్త :*

విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందిన సంఘటన నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం మధ్యాహ్నాం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మట్టగజ్జి అవిలయ్య(48) తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి మోటార్ ఆన్ చేయడానికి ప్రయత్నించగా విద్యుత్ తీగలు కాలికి తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు. ప్రభుత్వం మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# ప్రతిష్టాత్మకంగా సివిల్ రైట్స్ డే నిర్వహించండి

**- మామిడిపల్లి బాపయ్య,**

**బొంకూరి మధు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సివిల్ రైట్స్ డేను పెద్దపల్లి మండలంలో ప్రభుత్వ అధికారులు అందరూ పాల్గొని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం పెద్దపల్లి తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఫిబ్రవరి 29న సివిల్ రైట్స్ డేను తూతూ మంత్రంగా నిర్వహించకుండా తహశీల్దార్, ఎస్ఐ, ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొనాలని, జిల్లా కలెక్టర్ ఆదేశాలు పాటించకుండా కింది స్థాయి సిబ్బందిని సివిల్ రైట్స్ డేకు పంపించడం వల్ల దళితుల సమస్యలు అపరిష్కృతంగా ఉంటున్నాయని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య,



సీనియర్ జర్నలిస్ట్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధులు తహశీల్దార్‌కు వచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల సాధక బాధకాలు, అణగారిన వర్గాల ప్రజలు గ్రామాల్లో వారు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించే దిశగా నిర్వహించే సివిల్ రైట్స్ డేను నిర్వహించాల్సి ఉన్నప్పటికీ కొంత మంది అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రధాన కులపరమైన సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు అన్ని కులాలను సమన్వయం చేసేందుకు సివిల్ రైట్స్ డేను ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తుందని, గ్రామాలలో దళితుల మౌలిక సమస్యలను పరిష్కరించే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించాలని, సివిల్ రైట్స్ డేలో మండలానికి సంబంధించిన అందరూ ప్రభుత్వ అధికారులు పాల్గొనాలని ఈ వినతి ద్వారా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సంఘం సీనియర్ నాయకులు చంటి (అరికెల్ల) గణపతి, మాదిగ ఐక్యవేదిక నాయకులు పల్లె సదానందం తదితరులున్నారు.

# రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

**- సిపిఐ జిల్లా కార్యదర్శి**

**తాండ్ర సదానందం**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

గిట్టుబాటు ధర కల్పించడానికి చట్టం చేయడంతోపాటు దేశ వ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారాన్ని కోరుతూ దేశ రాజధాని ఢిల్లీలో జాతీయ కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో శాంతియుతంగా చేస్తున్న నిరసనలకు భారత కమ్యూనిస్ట్ పార్టీ పెద్దపల్లి జిల్లా సమితి పక్షాన సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం సంఘీభావం తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి కలెక్టర్ ద్వారా వినతి పత్రాన్ని సమర్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎలాంటి చిత్తశుద్ధి కనపరచడం లేదని, దేశ వ్యాప్తంగా రైతులకు సంబంధించి ప్రతి ముడి సరుకులపైన ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, జిఎస్‌టిల రూపంలో కేంద్రం మరింత భారం మోపుతుందని ఆరోపించారు. ఈ సమస్యలన్నింటికి గిట్టుబాటు ధర కల్పిస్తేనే పరిష్కారం దొరుకుతుందని సదానందం తెలిపారు. అంతేగాకుండా రైతులు ఎదుర్కొంటున్న అనేక న్యాయమైన సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని, లేని పక్షంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. భారత దేశంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించడం కోసం బిజెపి హటావో దేశ బచావో నినాదాన్ని



ఇండియా కూటమి తీసుకొని రాబోయే ఎన్నికల్లో ప్రజా పాలన ఏర్పాటు చేయబోతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ మాజీ కార్యదర్శి గౌతం గోవర్ధన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.కనకరాజు, నాయకులు పెరుక సతీష్, మార్కాపురి సూర్య, ఆసాల నవీన్, కల్లెపల్లి అశోక్ తదితరులున్నారు.

## అన్ని రంగాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాపగారి రాజుగౌడ్**



గంభీరావుపేట, ప్రభాతవార్త:

పది ఏళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో విఫలమయిందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాపగారి రాజుగౌడ్ ఆరోపించారు. సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. మిగులు బడ్జెట్‌తో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణాను బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల రాష్ట్రంగా మార్చిందన్నారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామిని బీఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీలు ఇప్పటివరకే అమలు చేయగా, మరో రెండు గ్యారంటీలయిన గృహలక్ష్మి కింద 200 యూనిట్ల విద్యుత్, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ మంగళవారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా అమలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే ఖచ్చితంగా అమలు చేసి తీరుతుందన్నారు. హామీలు నెరవేర్చని బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పిన వారికి బుద్ధి రాలేదని, అధికారం కోల్పోయిన వారు అహంకారంతో కాంగ్రెస్ పార్టీపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుండడం వారి అవివేకానికి నిదర్శనమని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ పేదలకు అండగా నిలిచి పార్టీ ఏదైతే చెప్పిందో అది అమలు చేసి తీరుతుందన్నారు. సమావేశంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగి స్వామి, కొత్తపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్, నాయకులు కాసా శ్రీనివాస్, గోపగారి లక్ష్మినారాయణగౌడ్, యెల్లె బాలకృష్ణ, బంగ్ల రాజుగౌడ్, ఎల్ల బాబురావు, ఏదుల్, గౌరిశంకర్, విఠల్‌గౌడ్, నాయక్, రాజిరెడ్డి, లింగారెడ్డి, నరేష్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఎనీమియా ముక్త్ భారత్‌లో భాగంగా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ఆదర్శ పాఠశాల మరియు ఇంటర్ విద్యార్థులకు సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులకు టీబీ పరీక్షలు నిర్వహించారు. ఐరన్ తక్కువగా ఉన్న విద్యార్థులకు ఐరన్‌కు సంబంధించిన మందులు అందచేశారు. కార్యక్రమంలో వైద్యులు అఖిల్, ఫార్మాసిస్టు నరేందర్, ప్రిన్సిపాల్ బొంది రమేష్‌లతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:





బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్ ఆదేశాల మేరకు గిఫ్ట్ ఏ స్మైల్ కింద పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు సోమవారం పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేశారు. గంభీరావుపేట మండలం వ్యాప్తంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాయనున్న 478 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు అందచేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, పట్టణ శాఖ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్, పెద్దవేణి వెంకటి, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావులతో పాటు బీఆర్ఎస్ నాయకులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో ఆత్మహత్య


ముస్తాబాద్, ప్రభాతవార్త.



ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన కంచం ప్రసాద్ (45) అనే వ్యక్తి అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడని ముస్తాబాద్ ఎఎస్ఐ హెచ్.వెంకట రమణ తెలిపారు. కూతురు పెండ్లి, కొడుకు చదువు కోసం అప్పులు తేగా, తెచ్చిన అప్పులు ఏ విధంగా తీర్చాలోనని తరుచూ బాధ పడుతూ ఉండే వాడని, ఈ క్రమంలో మనస్థాపానికి గురై సోమవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఈ మేరకు భార్య కంచం సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న ఎఎస్ఐ తెలిపారు.

## మోతుకుల కుంట చెరువులో 3వేలకు పైగా చేపల మృతి

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలోని మోతుకులకుంట చెరువులో సోమవారం 3వేలకు పైగా చేపలు మృతి చెందాయి. ఈ విషయాన్ని ముదిరాజ్ కులస్తులు తెలిపారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు చెరువులో విషం కలపడం వల్లనే చేపలు మృతి చెందాయని వారు ఆరోపించారు. చెరువులో విషం కలిపిన దుండగులను పట్టుకొని శిక్షించాలని, నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని ముదిరాజ్ కులస్తులు కోరారు.

## బిరుదు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ స్పీకర్

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా, ఆయన సతీమణి బిరుదు సుశీల, తనయుడు సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బిరుదు సమత రాధాకృష్ణ కుటుంబ సభ్యులను తెలంగాణ మాజీ స్పీకర్ మధుసూదన చారి సోమవారం బిరుదు నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ స్పీకర్ బిరుదు రాజమల్లుతో ఉన్న సాన్నిహిత్యాన్ని, అనుబంధాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి కౌన్సెలర్ ఉప్పు రాజ్‌కుమార్, కందుకూరి ప్రకాష్ తదితరులున్నారు.

## ప్రేరణ తరగతులు విజయవంతం చేయాలి


**మండల నోడల్ అధికారి చంటి గంగారాం**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి తలపెట్టిన ప్రేరణ తరగతులను విజయవంతం చేయాలని మండల నోడల్ అధికారి చంటి గంగారాం కోరారు. మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ దత్తసాయి ఫంక్షన్ హాల్‌లో కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇట్టి ప్రేరణ తరగతులకు జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరు కానున్నట్లు తెలిపారు. అదేవిధంగా మధుసూధన్‌రెడ్డి, రాజేశ్వరశాస్త్రీ మోటివేటర్స్‌గా వ్యవహరించనున్నట్లు వెల్లడించారు. ఇట్టి కార్యక్రమానికి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పేర్కొన్నారు.

## కరాటే పోటీలో మల్లన్నపేట విద్యార్థుల ప్రతిభ

గొల్లపల్లి,ప్రభాతవార్త :



ఆదివారం కరీంనగర్‌లో జరిగిన అండర్ 14 విభాగంలో నిర్వహించిన కరాటే పోటీలలో మండలంలోని మల్లన్నపేట ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు భవ్యశ్రీ,సంజన,అనుశ్రీ బంగారు పథకాలని సాధించగా మదుశ్రీ,ప్రణీత,వెండి పథకాలు సాధించారు.అక్షయ,కార్తీక,ప్రియ కాంస్య పథకాలను సాధించగా యమ్ఇవో జమునాదేవి విద్యార్థినిలను అభినందించారు.అనంతరం మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్స్ట్రక్టర్ చిరంజీవి,గ్రాండ్ మాస్టర్ హరికృష్ణ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సంవత్సరం లోపలనే రెండు లక్షల ఉద్యోగాలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం భర్తీ చేస్తుంది





### మొదటి పేజీ తరువాయి

ఈసందర్భంగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ యువత ఎంప్లాయ్‌గానే కాకుండా ఎంప్లాయ్ క్రియేటర్‌గా ఎదగాలని కోరారు. చదువుకుంటేనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని సూచించారు. నా కూతురు కూడా జాబ్ సంపాదించుకున్న తర్వాత మరో 150 మందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదిగిందని తెలిపారు. మీరంతా కూడా అదే స్థాయికి రావాలన్నారు. టాలెంట్ ఉంటే ఏ స్థాయికైనా ఎదగవచ్చని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతినెల వివిధ కంపెనీలతో జాబ్‌మేళా నిర్వహించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎంజి యూనివర్సిటీలో ఖాళీల భర్తీ సిఎం దృష్టికి తీసుకెళ్లి త్వరలో ఖాళీలన్నింటిని భర్తీ చేస్తామన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఇప్పటికే రూ. 100కోట్లు యూనివర్సిటీ అభివృద్ధి కోసం కేటాయించినట్లు వివరించారు. యువత కలలు కనాలే... వాటిని సాధించుకోవాలన్నారు. నిరుద్యోగ యువతీ, యువత ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలను పొందాలన్నారు. పెరుగుతున్న నిరుద్యోగాన్ని తగ్గించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రతి నెలరాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి జాబ్‌మేళాను నిర్వహిస్తున్నామన్నారు. ఇక్కడ జాబ్‌మేళాను నిర్వహించడానికి జిల్లా కలెక్టర్ హరిచందన చొరవ గొప్పదన్నారు. ఈ జాబ్‌మేళాలో ఎన్నో పెద్ద పెద్ద కంపెనీలు పాల్గొన్నాయని జాబ్ పొందిన వాళ్ళకు రూ. 10లక్షల నుండి రూ. 12లక్షల వరకు ప్యాకేజీ ఉన్నదని తెలిపారు. గత ప్రభుత్వంలో పేపర్ లీకేజిల కారణంగా నిరుద్యోగులు ఎంతో ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసు శాఖలో 13వేల మంది ఉద్యోగ అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇచ్చామన్నారు. ఉద్యోగాల కోసం ప్రిపేరయ్యే నిరుద్యోగులకు ప్రతిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా మెటీరియల్‌ను పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, జిల్లా ఎస్పి చందనా దీప్తి, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, ఎంజి యూనివర్సిటీ వైస్ చాన్సలర్ గోపాల్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి, ప్లేస్మెంట్ అధికారి ప్రశాంతి, టాస్క్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి యాక్షన్ ప్లాన్‌ని పటిష్టంగా చేపట్టండి




### ప్రజా అర్జీలపై స్పందించాలి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు

**ప్రభాతవార్త సూర్యాపేట:** జిల్లాలో వచ్చే వేసి నేపధ్యంలో నీటి ఎద్దడి సమస్య ఎక్కడ కూడా ఉత్పన్నం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో జడ్‌పీ సీఈఓ అప్పారావు, డిఆర్డిఓ మధుసూదన్‌రాజుతో కలిసి పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి రాకుండా సంబంధిత అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పనులకు సంబంధించిన ప్రతిపాదనలు ఆమోదం తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో ఎన్ఆర్ఈజీఎస్ నుండి సిసి రోడ్లు, డ్రైనేజీల పనులు చేపట్టాలని సూచించారు. ఇప్పటివరకు ప్రజాదర్బార్‌లో 321 దరఖాస్తులు వచ్చాయని వాటిలో 232 దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. మరో 89 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. ప్రజావాణిలో ఎక్కువగా వివిధ భూసమస్యలకు సంబంధించి 28, ఇతర శాఖలకు సంబంధించి 20, మొత్తం 48 దరఖాస్తులు అందాయని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

# ఎమ్మెల్యే బీఎల్ఆర్ స్టిక్కర్‌తో జోరుగా ఇసుక అక్రమ రవాణా

### మామూళ్లమత్తులో అధికారులు

### ప్రభుత్వ ఆదాయానికి గండి

**వేములపల్లి ప్రభాతవార్త:**

అక్రమ ఇసుక దందాపై ఉక్కు పాదం మోపుతామని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ వేములపల్లి మండల పరిధిలోని పలు గ్రామాలలో ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా యధేచ్ఛగా కొనసాగుతుందని పలువురు బహిరంగానే వ్యాఖ్యనిస్తున్నారు. అక్రమ ఇసుక వ్యాపారాన్ని అరికట్టాల్సిన రెవెన్యూ, మైనింగ్, పోలీసు అధికారులు తమదైనా దృష్టి సారించకపోవడంతో అక్రమార్కులు తమదైన శైలిఓల యాదేచ్ఛగా అక్రమ ఇసుక దందాను కొనసాగిస్తున్నారు. దీనికి తోడు అధికారులకు ఇసుక మాఫియా నుంచి ముడుపులు అందుతుండడంతో వీరి వ్యాపారం మూడు టిప్పర్లు, ఆరు ట్రాక్టర్లు అన్నట్లు సాగుతుంది. దీంతో ప్రభుత్వం ఆదాయానికి గండి పడుతోంది. వేములపల్లి మండల పరిధిలోని రావుల పెంట, కామేపల్లి గ్రామాల సమీపంలోని మూసి వాగు నుంచి ఇసుకను రాత్రి పగలు తేడా లేకుండా వందలాది ట్రాక్టర్ల ద్వారా అక్రమార్కులు మిర్యాలగూడెం, సూర్యాపేట, తిప్పర్తి ప్రాంతాలకు ఇసుకను తరలిస్తున్నారు. ప్రభుత్వ అనుమతితో ఆన్‌లైన్ రషీదు ఉంటేనే ఇసుక రవాణా చేయాలి, కానీ ఎలాంటి అనుమతులు లేకుండానే అధికారులకు మాముళ్లు అందజేస్తూ తమ వ్యాపారాన్ని యధేచ్ఛగా కొనసాగిస్తున్నారు. మార్కెట్‌లో ట్రాక్టర్ ఇసుక రూ.5500 ఉండడంతో వీరి అక్రమ ఇసుక మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా కొనసాగుతోంది. ఇసుకను రాత్రి వేళలో డంపు చేస్తూ తెల్లవారు జామను ట్రాక్టర్లు, వాహనాలతో తరలిస్తున్నారు. ఈ విషయమై స్థానికులు పోలీసులు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా నామమాత్రపు తనిఖీలు చేపట్టి చేతులు దులుపుకొంటున్నారు తప్ప కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇసుక అక్రమార్కులు యధేచ్ఛగా తమ ఇసుక అక్రమ దందాను కొనసాగిస్తూ అడ్డుపడిన గ్రామ ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇసుక అక్రమ రవాణాకు



వినియోగిస్తున్న ట్రాక్టర్‌లపై మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఫోటో స్టిక్కర్ ఉండటంతో అనేక అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. అధికార పార్టీ నాయకుల కనుసన్నలలో ఇసుక అక్రమ వ్యాపారం కొనసాగుతుందనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

# అందరూ పొదుపు చేయటం అలవాటు చేసుకోవాలి



### 2కే రన్‌ను ప్రారంభించిన కలెక్టర్

### రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వరంయలో

### ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

**ప్రభాతవార్త సూర్యాపేట:** పొదుపు చేయడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు అన్నారు. సోమవారం ఉదయం కొత్త బస్టాండ్ వద్ద 2కే రన్‌ను లీడ్ బ్యాంకు మేనేజర్ చింతల బాపూజీ కలిసి జెండా ఊపి ప్రారంభించారు. సూర్యాపేట పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి సద్దుల చెరువు వరకు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్, లీడ్ బ్యాంకు మేనేజర్ బాపూజీ మాట్లాడుతూ.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 26 నుండి మార్చి 2 వరకు ఆర్థిక అక్షరాస్యత వారాన్ని పాటిస్తుందన్ని తెలిపారు. సోమవారం నిర్వహించిన 2కే రన్‌లో సుమారుగా 450 మంది యువతీ, యువకులు, ఉద్యోగులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

### -క్రికెట్ క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవం

### -ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, శారీరక ధారుడ్యాన్ని పెంచుతారని భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఉద్ఘాటించారు. ఇటీవల ఎదులబాద్‌లోని ఎ పీ ఎన్ మైదానంలో క్రికెట్ కోచ్ పెరుమాండ్ల అశోక్ ఆధ్వర్యంలో అండర్ -12, అండర్-15 క్రికెట్ ఇన్విటేషన్ టోర్నఎంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 12 జట్లు పాల్గొన్నాయి. అండర్ 12 విభాగంలో మొదటి స్థానంలో హయత్ నగర్‌కి చెందిన ఎస్ఆర్ఎంసిఎఫ్ క్రికెట్ అకాడమీ జట్టు నిలవగా, ద్వితీయ స్థానంలో శ్రీలంకకు చెందిన జట్టు నిలిచింది. అండర్ 15 విభాగంలో హయత్ నగర్‌కి



చెందిన ఎస్ఆర్ఎంసిఎఫ్ క్రికెట్ అకాడమీ జట్టు మొదటి స్థానంలో, ద్వితీయ స్థానంలో బెంగుళూర్ జట్టు నిలిచింది. ఈ సందర్భంగా క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవంలో ముఖ్యఅతిధిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని క్రీడాకారులకు బహుమతులు అందజేసి



క్రీడాకారులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఎంసిఎఫ్ క్రికెట్ అకాడీమ ఫౌండర్ పసుపులేటి రిషితశ్రీ, ఎస్ఆర్ఎంసిఎఫ్ క్రికెట్ అకాడమీ హెడ్ కోచ్ పీవీ శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు కొండమడుగు భీమయ్య, కోచ్ సాయి తదితరులు పాల్గొన్నారు.